


# విజయభాను




విశాఖపట్నం, శనివారం 30-11-2019 VIJAYABHANU DAILY ⁎ VISAKHAPATNAM సంపుటి : 43 సంచిక : 71 పేజీలు : 8 వెల : 1 రూపాయి

# ఉగ్రవాదాన్ని నివారించండి

- శ్రీలంక అభివృద్ధికి పూర్తి సాయమందిస్తాం
- ద్వైపాక్షిక బలోపేతానికి ప్రాధాన్యత
- భారత ప్రధాని నరేంద్ర మోదీ



న్యూఢిల్లీ : శ్రీలంక అభివృద్ధికి భారత్ పూర్తి సహకారం అందిస్తుందని ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. దేశ ఆర్థిక అభివృద్ధికి, ఉగ్రవాదాన్ని ధీటుగా ఎదుర్కొనేందుకు శ్రీలంకకు 450 మిలియన్ డాలర్ల ఆర్థిక సాయం అందజేయనున్నట్టు మోదీ ప్రకటించారు. ఇటీవల శ్రీలంక అధ్యక్షునిగా బాధ్యతలు చేపట్టిన గొటబాయా రాజపక్స.. తన తొలి విదేశీ పర్యటనలో భాగంగా గురువారం ఢిల్లీ చేరుకున్నారు. మూడు రోజుల పర్యటనలో భాగంగా శుక్రవారం ప్రధాని మోదీతో రాజపక్స భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఇరుదేశాల అభివృద్ధి, ఉగ్రవాదం నివారణకు చేపట్టాల్సిన చర్యలపై ఇరువురు నేతలు చర్చించారు. అనంతరం మోదీ మాట్లాడుతూ.. శ్రీలంకతో ద్వైపాక్షిక సంబంధాల బలోపేతానికి భారత్ ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఏప్రిల్ 21 ఈస్టర్ రోజున శ్రీలంకలో జరిగిన దాడులను ఖండించిన మోదీ.. ఉగ్రవాదం పోరులో భాగంగా శ్రీలంకకు 50 మిలియన్ డాలర్లు అందజేయనున్నట్టు తెలిపారు. అలాగే శ్రీలంక ఆర్థిక వృద్ధి కోసం 400 మిలియన్ డాలర్ల సాయం ప్రకటించారు. ఇండియన్ హౌసింగ్ ప్రాజెక్టు కింద శ్రీలకంలో ఇప్పటికే 46,000 గృహాలు నిర్మించామని..

తరువాయి 2లో..

## ప్రపంచ సంపన్నుల జాబితాలోకి ముకేశ్ అంబానీ..



న్యూఢిల్లీ: రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముకేశ్ అంబానీ మరోసారి సత్తా చాటారు. ప్రపంచ సంపన్నుల జాబితాలో ముకేశ్ అంబానీ మొదటి పది స్థానాల్లో చోటు దక్కించుకున్నారు. ఫోర్బ్స్ విడుదల చేసిన ద రియల్ టైమ్ బిలియనీర్

తరువాయి 2లో..

## థాకరే.. బలపరీక్ష నేడే



ముంబయి : శివసేన అధినేత ఉద్ధవ్ థాకరే మహారాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సీఎం థాకరేకు ఎమ్మెల్యేలు, ఎంపీలు, సచివాలయ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. మంత్రాలయకు చేరుకోగానే సీఎం ఉద్ధవ్‌కు సచివాలయ సిబ్బంది స్వాగతం పలికారు. కొత్త ముఖ్యమంత్రిని తమ సెల్‌ఫోన్లలో ఫోటోలు తీసుకునేందుకు సిబ్బంది పోటీ పడ్డారు. మహారాష్ట్ర సీఎంగా ఉద్ధవ్ థాకరే ప్రమాణస్వీకారం చేసిన సంగతి తెలిసిందే.

**నేడేబలపరీక్ష**

శివసేన, ఎన్సీపీ, కాంగ్రెస్ నేతృత్వంలో కొలువుదీరిన కొత్త ప్రభుత్వం.. శనివారం బలపరీక్షను ఎదుర్కోనుంది. ఈ బలపరీక్ష శనివారం మధ్యాహ్నం 2 గంటల సమయంలో

తరువాయి 2లో..

# ఏయూ అభివృద్ధిలో నేను సైతం...

- ఏయూ ఆర్ట్స్ అండ్ కామర్స్ హాస్టల్ చీఫ్ వార్డెన్‌గా డా. ప్రేమానందం
- ఉత్తర్వులను అందజేసిన రిజిస్ట్రార్.. నేడు బాధ్యతల స్వీకరణ
- విద్యార్థులకు నాణ్యమైన భోజన, వసతి కల్పించేందుకు కృషి
- గత అనుభవాలతో హాస్టల్ అభివృద్ధికి మరింత పాటుపడతా
- ఏయూ ఆచార్య డా. ప్రేమానందం



విశాఖ సిటీః ఆంధ్ర విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ కామర్స్ హాస్టల్ చీఫ్ వార్డెన్‌గా డా. పేటేటి ప్రేమానందం నియమితులయ్యారు. ప్రస్తుతం డా. ప్రేమానందం ఆంధ్రా యూనివర్సిటీలో డిపార్ట్‌మెంట్ ఆఫ్ పొలిటికల్ సైన్స్ అండ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ ప్రొఫెసర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. శుక్రవారం ఏయూ రిజిస్ట్రార్ వి. కృష్ణమోహన్, వైస్ ఛాన్సలర్ ప్రసాద రెడ్డిలు కలిసి నియామక ఉత్తర్వులను డా. ప్రేమానందంకు అందజేశారు. ఆర్ట్స్ అండ్ కామర్స్

తరువాయి 2లో..



## జగన్ ఆశయాలకు ఆకర్షితుడనయ్యా

- టీడీపీలో గుర్తింపులేకనే రాజీనామా చేశా
- వైకాపాలో చేరిన కారెం శివాజీ




అమరావతి: ఆంధ్రప్రదేశ్ ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్ కారెం శివాజీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమక్షంలో ఆయన శుక్రవారం ఆయన పార్టీలో చేరారు. కారెం శివాజీకి సీఎం జగన్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాగా గత సార్వత్రిక ఎన్నికల్లో ఘోర

తరువాయి 2లో..

## నరేగా బకాయిలు విడుదల చేయండి

### ఎంపీ విజయసాయిరెడ్డి



న్యూఢిల్లీ : మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం (నరేగా) కింద రాష్ట్రానికి రావలసిన రూ.2,246 కోట్ల రూపాయల బకాయిలను వెంటనే విడుదల చేయవలసిందిగా ఎంపీ విజయసాయిరెడ్డి కేంద్ర గ్రామీణాభివ ృద్ధి శాఖ మంత్రికి విజ్ఞప్తి చేశారు. రాజ్యసభలో శుక్రవారం ఆయన మాట్లడుతూ... ఏడాదిలో వంద రోజులపాటు వేతనంతో కూడిన పని కల్పించే గ్రామీణ ఉపాధి హామీ పథకం వలన వేలాది కుటుంబాలకు జీవనోపాధి భద్రత కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ పథకం ఆంధ్రప్రదేశ్‌లోని గ్రామీణ ప్రాంత ప్రజానీకానికి ప్రధానమైన ఆదాయ వనరుగా మారిందని ఆయన తెలిపారు. ఈ ఏడాది రాష్ట్రంలో విచిత్రమైన వాతావరణ పరిస్థితులు ఏర్పడ్డాయని పేర్కొన్నారు. రాష్ట్రంలో అనేక ప్రాంతాలను కొన్ని నెలలపాటు దుర్భిక్షం వెంటాడింది. ఆ తర్వాత అంతే స్థాయిలో ఎడతెగని వర్షాలు ముంచెత్తాయన్నారు. క ృష్ణా, గోదావరి నదీ పరీవాహక ప్రాంతాలు నెలల తరబడి వరదలతో సతమతమయ్యాయి. ఈ పరిస్థితుల్లో గ్రామీణ ప్రాంత ప్రజలకు ఉపాధి హామీ పథకం ద్వారా లభించే ఆదాయమే దిక్కయిందని పేర్కొన్నారు. అయితే దురద ృష్టవశాత్తు కేంద్రం నుంచి ఈ పథకం కింద విడుదల కావలసిన నిధులు సకాలంలో అందకపోవడంతో ఈ పథకం కింద డిమాండ్‌కు తగిన విధంగా పనులు కల్పించేలేని పరిస్థితి ఏర్పడింది. ఉపాధి హామీ కింద పని చేసే కూలీలకు వేతనం 100 శాతం కేంద్ర నిధుల నుంచే చెల్లిచడం జరుగుతుంది. మెటీరియల్ ఖర్చుతో పాటు స్కిల్డ్, సెమీ స్కిల్డ్ వర్కర్ల వేతనాల కింద చేసే ఖర్చులో కేంద్రం 75 శాతం భరిస్తుంది. ఈ నిధులను కేంద్రం బకాయి పెట్టడం వలన ఉపాధి హామీ పథకం కింద గ్రామీణ ప్రజలకు పనులు కల్పించలేని పరిస్థితులు నెలకొన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో రాష్ట్రానికి రావాల్సిన బకాయిలు మొత్తాన్ని సత్వరమే విడుదల చేయవలసిందిగా విజయసాయిరెడ్డి కేంద్ర గ్రామీణాభివ ృద్ధి శాఖ మంత్రికి విజ్ఞప్తి చేశారు.

## బార్లా లైసెన్స్‌లు

### జనవరి 1నుంచి కొత్త పాలసీ.. గెజిట్ నోటిఫికేషన్ జారీ

అమరావతి : రాష్ట్రవ్యాప్తంగా బార్ లైసెన్సులకు సంబంధించిన గెజిట్ నోటిఫికేషన్‌ను ప్రభుత్వం శుక్రవారం సచివాలయంలో జారీ చేసింది. ఈ మేరకు వచ్చే జనవరి 1నుంచి కొత్త బార్ పాలసీని అమలు చేయాలని ప్రభుత్వం ఇదివరకే నిర్ణయించిన సంగతి తెలిసిందే.

తరువాయి 2లో..




# ఉగాది నాటికి 25 లక్షల ఇళ్లు




విజయవాడ: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు రెండు ప్రధాన కార్యక్రమాలు చేపట్టామని వాటిలో మొదటిది పేదలందరికి ఇళ్లు, రెండవది భూ రికార్డుల ప్రక్షాళన అని ఉపముఖ్యమంత్రి పిల్లి సుభాష్ చంద్రబోస్ తెలిపారు. విజయవాడలో శుక్రవారం విలేకరుల సమావేశంలో డిప్యూటీ సీఎంతో పాటు మంత్రి పేర్ని నాని, గ ృహ నిర్మాణ శాఖ మంత్రి శ్రీరంగనాథ రాజు

### భూ రికార్డుల ప్రక్షాళన

### ఉపముఖ్యమంత్రి పిల్లి సుభాష్ చంద్రబోస్

పాల్గొన్నారు. ఈ సమావేశంలో పిల్లి సుభాష్ చంద్రబోస్ మాట్లాడుతూ... పేదల ఇళ్లు, భూ రికార్డుల ప్రక్షాళనను అధికారులు సవాలుగా తీసుకోని, గ్రామ వాలంటీర్ వ్యవస్థను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రస్తుతానికి ప్రభుత్వ స్థలాల గుర్తింపు జరిగిందని... ప్రైవేటు స్థలాల గుర్తింపు జరుగుతోందని తెలిపారు. పశ్చిమ, క ృష్ణ జిల్లాల కలెక్టర్లు రికార్డుల నిర్వహణలో ముందంజలో వున్నారని, గ్రామాల్లో భూ రికార్డుల ప్రక్షాళన జరగాల్సి ఉందని ఆయన పేర్కొన్నారు. గత కొంత కాలంగా రెవెన్యూ రికార్డులు ప్రక్షాళనకు నోచుకోలేదని, రికార్డులు సరిగా లేకపోవడంతో ప్రభుత్వానికి నష్టం వస్తుందని వ్యాఖ్యానించారు. గ్రామ సచివాలయ ఉద్యోగులను నాన్ రెవెన్యూ పనుల్లో సైతం వినియోగించుకోవాలని అన్నారు. జూలై, ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో జమాబందీ కార్యక్రమం చేపడుతున్నామని తెలిపారు. అలాగే రెవెన్యూ

తరువాయి 2లో..

# ఏయూ అభివృద్ధిలో నైను సైతం..



విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ కామర్స్ హాస్టల్ చీఫ్ వార్డెన్గా నియమితులైన డాక్టర్ పేటేటి ప్రేమానందంకు శుభాకాంక్షలు తెలియజేస్తున్న ఏయూ ఉపాధ్యాయ, విద్యార్థి సంఘాల ప్రతినిధులు మరియు వైఎస్ఆర్ సీపీ పార్లమెంట్ నాయకుడు కాంతారావు, వైఎస్ఆర్ టియు ప్రెసిడెంట్ లక్ష్మణ్ బాబు, మోహన్ బాబు, కల్యాణ్ తదితరులు

మొదటి పేజీ తరువాయి

హాస్టల్ చీఫ్ వార్డెన్గా నియమితులైన డా. ప్రేమానందంకు సహాధ్యాపకులు, విద్యార్థులు, పలు సంఘాల నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో డా. ప్రేమానందం మాట్లాడుతూ తనపై ఏయూ పాలకులు ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా విశ్వవిద్యాలయాభివృద్ధికి, విద్యార్థుల ఉన్నతికై అవిరళ కృషి చేయగలవాడనని హామీ ఇచ్చారు. హాస్టల్లో విద్యార్థులకు కావలసిన అన్ని మౌలిక వసతులు, నాణ్యమైన భోజనం తాగునీరు, నిరంతర విద్యుత్ అందించడమే ప్రధాన ధ్యేయమని అన్నారు. హాస్టల్లో ఎటువంటి సమస్యలున్నా తమ దృష్టికి తీసుకువచ్చి వాటి పరిష్కారానికి కృషి చేసేందుకు విద్యార్థులు సహకరించాలని ఆయన కోరారు. డా. ప్రేమానందం గడిచిన 11 సంవత్సరాల పాటు ఇదే హాస్టల్లో వార్డెన్గా విధులు నిర్వహించారు.

డా. ప్రేమానందం గుంటూరు జిల్లా నగరం మండలం అల్లాపుర్రు మారుమూల గ్రామంలో జన్మించారు. తల్లిదండ్రులు నిరక్షరాస్యులు కావడం, చిన్నతనంలోనే తండ్రి స్వర్గస్తులు కావడంతో ప్రేమానందం రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ స్ఫూర్తితో చదువుకునేందుకు ఉత్సాహం చూపించారు.

కుటుంబ నేపథ్యం ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన పరిస్థితులలో ఉన్నందు వలన ప్రేమానందం విద్యాభ్యాసానికి అంతరాయం ఏర్పడింది. దీంతో, వ్యవసాయ కూలీగా మారి జీవనం గడుపుతూ తన విద్యను కొనసాగించేవారు.

బాల్య విద్యాభ్యాసం నుంచి 10వ తరగతి వరకు చింకపాలెంలో చదువుకున్నారు. తదుపరి ఇంటర్మీడియట్ చదువుకోసం డా. బి.ఆర్. అంబేద్కర్ మెమోరియల్ కాలేజి - తెనాలిలో చేరారు. డిగ్రీ విద్యను ఎంవిజిఆర్ఆర్ - భట్టిప్రోలులో, పోస్టు గ్రాడ్యుయేషన్ ఆంధ్రా యూనివర్శిటీ పొలిటికల్ సైన్స్లో పట్టభద్రులయ్యారు. అనంతరం ఏయూలోనే పొలిటికల్ అవేర్నెస్ గుంటూరు జిల్లాలో దళితులపై రాజకీయ, సామాజిక చైతన్యంపై విశేషమైన పరిశోధనలు చేసి డాక్టర్ పట్టా (పిహెచ్డి)ను అందుకున్నారు. ప్రేమానందం తెగువ, పట్టుదలతో సాధించిన ఘనతకు గుర్తింపుగా 2006లో ఏయూలో అసిస్టెంట్ ప్రొఫెసర్గా జాయిన్ అయి 2007 నుండి 16 వరకు ఆర్ట్స్ అండ్ కామర్స్ హాస్టల్ వార్డెన్గా పని చేశారు. అదే సమయంలో 2013 నుండి ఏయూ డిపార్ట్మెంట్ ఆఫ్ పొలిటికల్ సైన్స్ అండ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్మెంట్ హెడ్గా పని చేస్తున్నారు.

ఆ సమయంలోనే డిపార్ట్మెంట్ అభివృద్ధికి విశేషమైన కృషి చేస్తూ అప్పటి ఎంపీ పనబాక లక్ష్మి నిధుల ద్వారా మొట్టమొదటి సారిగా ఇ-క్లాస్ రూమ్లను రూపొందించారు. రీసెర్చ్ స్కాలర్స్కు కంప్యూటర్ ల్యాబ్ తయారు చేయించి హెడ్ రూమ్, ఆఫీస్ రూమ్ను సొంత నిధులతో అభివృద్ధి చేశారు.

ఏయూలో పురాతనమైన 62/ఎ గ్యాలరీని పునర్నిర్మించడంలో ప్రేమానందం కృషి మరువలేనిది. విద్యార్థులకు పోటీ పరీక్షలకు (కాంపిటేటివ్ పరీక్షలకు) కావలసిన సెమినార్స్, వర్క్షాప్లను నిర్వహించి వారిని ఉన్నతులుగా తీర్చిదిద్దడంలో కృతకృత్యులయ్యారు.

విద్యార్థులందరినీ శత శాతం క్లాసులకు హాజరై వినయసంపన్నులుగా తీర్చిదిద్దారు. సిలబస్లో మార్పులు తీసుకువచ్చి విద్యార్థులకు సమాజానికి అవసరమైన మార్పులు, చేర్పుల ద్వారా బోధించడం శ్రేయస్కరమని, ఆ దిశగా అడుగులు వేశారు. డిపార్ట్మెంట్లో సివిల్స్, గ్రూప్ -1 సంబంధిత సిలబస్ను కూడా ఇందులో పొందుపరిచేందుకు కృషి చేశారు.

డా. ప్రేమానందం స్ఫూర్తితో సుమారు 500 మంది విద్యార్థులు తన హయాంలో వివిధ శాఖలలో ఉద్యోగాలు పొందారు. 2017లో ఏయూ ఫ్యాకల్టీ క్లబ్ సెక్రటరీగా ఎన్నుకోబడ్డారు.

ఫ్యాకల్టీ క్లబ్ మొత్తాన్ని ఉద్యోగస్తులకు ఉపయోగపడే విధంగా వినూత్నంగా రూపొందించారు. ఫ్యాకల్టీ క్లబ్ను అభివృద్ధి చేస్తూనే క్యాంటీన్ మరియు మెయిన్ హాల్కు ఏసీలు, టీవీలు, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించారు.

ఏయూ ఉద్యోగస్తుల సంక్షేమ సంఘం కోశాధికారిగా రెండున్నర సంవత్సరాలు పని చేసి, సంఘ అధ్యక్షునిగా 2018 మే నెలలో బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి ఉద్యోగస్తుల సంక్షేమం కొరకు రుణాలపై వడ్డీ రేట్లు తగ్గించే విధంగా కృషి చేశారు. అలాగే బోర్డు రూమ్ను అభివృద్ధి చేసి సొసైటీ వ్యవస్థాపకులైన ముళ్ళపూడి సుబ్బారావు విగ్రహాన్ని అక్టోబర్ -19న ప్రారంభించారు.

అలాగే రిజిస్ట్రార్ ఆఫీసు ఎదురుగా డీన్ కార్యాలయ ప్రాంగణంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు, 2013లో ఫౌండేషన్ వేశారు. ఈ విగ్రహ ఏర్పాటి కమిటీకి వైస్ ప్రెసిడెంట్ హోదాలో విశేషమైన కృషి చేసి విగ్రహాన్ని ముఖ్య భూమిక పోషించారు. అలాగే ఈ విగ్రహం చుట్టూ పార్క్ రూపంలో ఆహ్లాదకరంగా ప్రాంగణం తయారు చేసేందుకు ఎంతగానో కృషి చేశారు.

డా. ప్రేమానందం ఇదే స్ఫూర్తితో విశ్వవిద్యాలయాన్ని, విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు మరింతగా కృషి చేయాలని పలువురు కోరుతున్నారు.

నేడు కనకమహాలక్ష్మి బ్యాంకు

## ఖాతాదారుల సమావేశం

**మేనేజర్ పిట్ల రాజేశ్వరరావు**

నర్సీపట్నం : ఈ నెల 30న నర్సీపట్నం ది కనకమహాలక్ష్మి కో ఆపరేటివ్ బ్యాంకు ఖాతాదారుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని మేనేజర్ పిట్ల రాజేశ్వరరావు తెలిపారు. శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. సహకార రంగంలోనే నూతన వరవడిలో ది కనక మహాలక్ష్మి కోఆపరేటివ్ బ్యాంక్ సేవలం దిస్తుందని తెలిపారు.

నేటికి ఎనిమిది సంవత్సరాలు పూర్తి చేసుకొని తొమ్మిదో సంవత్సరంలో అడుగుపెడుతుందని, అందుకు ఖాతా దారుల సహకారం ఎంతో ఉందని పేర్కొన్నారు.

బ్యాంకు నేటికి సుమారు రూ.12కోట్లు డిపాజిట్లు సేకరించి సుమారు రూ.16 కోట్లు దాకా రుణాలు మంజూరు చేసి బ్యాంకు ప్రగతి సాధించిందన్నారు. నర్సీపట్నం చుట్టు పక్కల మండలాలు, ఏజెన్సీ గ్రామాల నుంచి సుమారు 7వేల మంది ఖాతాదారులు బ్యాంకు సేవలం దిస్తుందన్నారు.

## అసంఘటిత కార్మికులకు పి.యం.-ఎస్.వై.యం.,



కాకినాడః భారత ప్రభుత్వం ఇప్పటి వరకు రైతులకు సంబంధించి ఇన్సురెన్స్ కార్యక్రమాలు చేపట్టిందని, ప్రస్తుతం అసంఘటిక కార్మికులకు శ్రమయోగి మాన్ ధన్ పింఛన్ పథకం (పి.యం.-ఎస్.వై.యం.) అమలుకి తెచ్చిందని జిల్లా కలక్టర్ డి.మురళీధర్ రెడ్డి అన్నారు. శుక్రవారం కలక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి పి.యం.-ఎస్.వై.యం., ఎన్.పి.ఎస్. ట్రైడర్ల సమీక్షా సమావేశం జిల్లా కలక్టర్ అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా కలక్టర్ మురళీధర్ రెడ్డి మాట్లాడుతూ ఈ పింఛను కార్యక్రమం వివరాలను ప్రజల్లోకి తీసుకుపోవాలని అన్నారు. ఈ కార్యక్రమం క్రింద 18 సంవత్సరాల వయస్సు నుండి 45 సంవత్సరాల వయస్సు వారిని చేర్పించవల్సి ఉందని, అయితే 30 సం. నుండి 40 సంవత్సరాల వరకు కార్మికుల పై దృష్టి పెట్టి వారిని ఈ పథకంలో చేర్పించాలని కోరారు. ఈ పథకం జిల్లా లక్ష్యాలను నిర్ణయించి, మహిళా గ్రూపుల వారిని, జిల్లా గ్రామీణ ఉపాధి పథకం లబ్దిదారులను చేర్పించాలన్నారు. ఈ ప్రక్రియ డి.ఆర్.డి.ఏ, డ్వామా శాఖ సహకారాన్ని తీసుకోవాలని కలక్టర్ ఆదేశించారు.

కార్మిక శాఖ డిప్యూటీ కమీషనర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ పథకంలో చేరిన వారికి 60 సంవత్సరాలు దాటిన తరువాత నెలకు భరోసా పింఛన్ మూడు వేల రూపాయసల వరకు వస్తుందని తెలిపారు.

## ఏపీజేఏసీ ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా



భీమునిపట్నం: ఎపి జెఎసి 11వ పిఆర్ సి అమలు,సిపిఎస్ రద్దు తదితర సమస్యలపై దశలవారీ ఉద్యమంలో భాగంగా శుక్రవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 6 నెలలు గడుస్తున్నా ఉద్యోగుల సమస్యలను పరిష్క రించడంలో ఆలసత్వం వహిస్తుందని ఆవేదన వ్యక్తంచేశారు. కొత్త ప్రభుత్వం ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తామని ప్రకటించి ఉద్యోగుల్లో ఉత్సాహాన్ని నింపారని అన్నారు. ఈ ప్రభుత్వం ఉద్యోగుల కు అనుకూలమైన ప్తభుత్వమనీ ఉద్యోగుల సమస్యలు పరిష్కారం అవుతాయనీ ఉద్యోగులు,ఉపాధ్యాయులు, పెన్షనర్లు ఆశతో ఎదురుచూసినట్లు చెప్పారు.

1వ వేతన సవరణ సంఘం జూన్ 30నాటికి నివేదికను ప్రభుత్వం నకు సమర్పించవలసి ఉందని, కాని ప్రభుత్వం ఆ గడువును మొదట సెప్టెంబర్ వరకు పొడిగించిందని, తరువాత నవంబర్ వరకు పొడిగించిందని అన్నారు. జూలై 1 నుండి 11వ పిఆర్ సి అమలు కావాలని కానీ ఇప్పటికి ఎలాంటి మార్ప రాలేదనీ చెప్పారు. ప్రతి ఆరు నెలలకు ఒకసారి చెల్లించవలసిన కరువు భత్యం మూడు విడతల బకాయి అలాగే వుందని అన్నారు. డిశంబర్ 10న జిల్లా కలెక్టరేట్ వద్ద, డిశంబర్ 20న రాష్ట్ర స్థాయి ధర్నాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎన్.జీ.ఓ అధ్యక్షులు ఈశ్వర రావు,మాజీ అధ్యక్షులు కె.ముత్యాలరావు, వైస్ ప్రెసిడెంట్ కాళ్ళ సాయిబాబా, కోశాధికారి కోటేశ్వరరావు, ఎ.పి.టి.ఎఫ్.టీచర్స్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

## ఉగ్రవాదాన్ని నివారించండి

భవిష్యత్తులో మరో 14,000 గృహాలు నిర్మిస్తామని తెలిపారు. శ్రీలంక ఎన్నికల్లో విజయం సాధించిన రాజపక్సకు అభినందనలు తెలిపారు.

రాజపక్స మాట్లాడుతూ.. శ్రీలంక అభివృద్ధికి భారత్ ముందుకు వచ్చినందుకు మోదీకి కృతజ్ఞతలు తెలిపారు. నిఘా వర్గాలను మరింత శక్తివంతం చేసేందుకు ప్రధాని మోదీ 50 మిలియన్ డాలర్ల సాయం ప్రకటించడం సంతోషంగా ఉందన్నారు. కాగా, శుక్రవారం ఉదయం రాజపక్సకు రాష్ట్రపతి భవన్ వద్ద రాష్ట్రపతి రామ్నాథ్ కోవింద్, ప్రధాని మోదీ సాదర స్వాగతం పలికారు. అనంతరం భారత విదేశాంగ శాఖ మంత్రి ఎస్ జైశంకర్ను రాజపక్స కలిసి చర్చలు జరిపారు.

## ప్రపంచ సంపన్నుల జాబితాలోకి ముకేశ్ అంబానీ..

జాబితాలో ఆయన తొమ్మిదో స్థానంలో నిలిచారు. 2019కి గానూ ఫోర్బ్సు విడుదల చేసిన ప్రపంచ కుబేరుల జాబితాలో ఆయన 13వ స్థానంలో నిలిచారు. ఫోర్బ్సు విడుదల చేసిన ది రియల్ టైమ్ బిలియనీర్ జాబితా ప్రకారం ముకేశ్ అంబానీ ఆస్తుల విలువ 60.8 బిలియన్ డాలర్లు. కాగా.. అమెజాన్ వ్యవస్థాపకుడు జెఫ్ బెజోస్ ఈ జాబితాలో 113 బిలియన్ డాలర్ల సంపదతో మొదటిస్థానంలో ఉన్నారు.

## థాకరే.. బలపరీక్ష నేడే

జరిగే అవకాశం ఉంది. డిసెంబర్ 3లోపు అసెంబ్లీలో బలాన్ని నిరూపించుకోవాలని ఉద్ధవ్కు గవర్నర్ భగత్ సింగ్ కోశ్యారీ చెప్పారు. 288 అసెంబ్లీ స్థానాలున్న మహారాష్ట్రలో ప్రభుత్వ ఏర్పాటుకు కావాల్సిన మేజిక్ ఫిగర్ 145. శివసేన, ఎన్సీపీ, కాంగ్రెస్కు ఉన్న బలం 162 మంది ఎమ్మెల్యేలు.

***మహారాష్ట్రలో పార్టీల బలాబలాలు..*** బీజేపీ - 105, శివసేన - 56, ఎన్సీపీ - 54, కాంగ్రెస్ - 44, బహుజన్ వికాస్ అగడి - 3, ఎంఐఎం - 2, ప్రహార్ జనశక్తి పార్టీ - 2, సమాజ్వాదీ పార్టీ - 2, ఇతరులు - 13

## ఉగాది నాటికి 25 లక్షల ఇళ్లు

డిపార్ట్మెంట్లో పనులు త్వరితగతిన జరగవనే విమర్శ ఉందని, రికార్డుల ప్రక్షాళన జరిగాక అత్యంత మంచిపేరు తెచ్చుకునే శాఖగా రెవెన్యూ శాఖ ఉంటుందని పిల్లి సుభాష్ పేర్కొన్నారు. అలాగే గృహ నిర్మాణ శాఖ మంత్రి రంగనాథ రాజు మాట్లాడుతూ.. ఉగాది నాటికి పేదలందరికి ఇళ్ల స్థలాలు, ఇళ్లు ఇస్తామని తెలిపారు. ఈ క్రమంలో 9 జిల్లాలో 3 లక్షల మందికి ఇళ్లు కావాల్సి ఉన్నట్లు వెల్లడించారు. ఇక నవరత్నాల్లో ముఖ్యమైనది పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వడమే అని మంత్రి పేర్కొన్నారు. మార్చి నాటికి 13 లక్షల ఇళ్లు కేంద్రం నుంచి పొందేలా చర్యలు చేపడుతున్నామని, ఇక రవాణా, సమాచార శాఖ మంత్రి పేర్ని నాని మాట్లాడుతూ.. 25 లక్షల ఇళ్లు పేదవారికి ఇవ్వబోతున్నామని, తమ ప్రభుత్వం ఇచ్చే ఇళ్లు, ఇళ్ల స్థలాలు దాదాపు 70శాతం మంది అత్యంత పేద వర్గానికి చెందిన వారి కోసమేనని తెలిపారు.

## జగన్ ఆశయాలకు ఆకర్షితుడనయ్యా

పరాజయం పాలైన టీడీపీకి భవిష్యత్తు లేదని భావించిన.. శివాజీ గురువారమే ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ పదవికి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. టీడీపీలో సరైన గుర్తింపు లేకనే రాజీనామా చేశానని తెలిపారు. సీఎం వైఎస్ జగన్ ఆశయాలకు, ప్రజా సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు పేర్కొన్నారు. బేషరతుగా వైస్సార్సీపీలో చేరుతున్నాను. ఎస్సీ ఎస్టీల కోసం సీఎం తీసుకుంటున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలు చాలా బాగున్నాయి. 6 నెలల్లోనే 6 లక్షల ఉద్యోగాలు కల్పించారు. ఎస్సీ ఎస్టీ కుటుంబాల్లో ఉద్యోగాలు వచ్చి వారి కళ్ళలో కాంతి కనిపిస్తోంది. నవరత్నాలు ద్వారా రాష్ట్రాన్ని సంక్షేమ ఆంధ్రప్రదేశ్గా మారుస్తున్నారు. ప్రాథమిక స్థాయిలో ఇంగ్లీష్ మీడియం తీసుకువచ్చి మేలు చేశారు. మేమంతా సీఎం జగన్కు అండగా ఉంటాం అని తెలిపారు.

## బార్లా లైసెన్స్లు

కాగా కొత్త బార్ పాలసీ విధానం కింద రూ. 10 లక్షలు బార్ లైసెన్స్ దరఖాస్తు ఫీజుగా ప్రభుత్వం నిర్ణయించింది. వచ్చే జనవరి 1 నుంచి 2021 డిసెంబర్ 31 వరకు రెండేళ్ల పాటు లైసెన్సులు జారీ చేయనున్నట్లు తెలిపింది. రాష్ట్రంలోని మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, నగర పంచాయతీలను యూనిట్లుగా నిర్ధారించి ప్రభుత్వం బార్లను కేటాయించనుంది. డిసెంబర్ 6 వరకు ఆన్లైన్లో దరఖాస్తులు స్వీకరించనున్నట్లు పేర్కొంది. కాగా, డిసెంబర్ 7న మధ్యాహ్నం 2 గంటలకు లాటరీ తీయనున్న కలెక్టర్లు అదేరోజు రాత్రి 7 గంటలకు బార్ల కేటాయింపుల జాబితాను విడుదల చేయనున్నారు. ప్రభుత్వం నిర్ణయించిన కొత్త బార్ల నాన్ రిఫండబుల్ రిజిస్ట్రేషన్ లైసెన్సు ఫీజుల వివరాలు ఇలా ఉన్నాయి. 50 వేలు లోపు జనాభా ఉన్న ప్రాంతాల్లో బార్ల కు ఏడాదికి రూ. 25 లక్షలు. 5 లక్షల లోపు జనాభా ఉన్న పట్టణాల్లో బార్ల కు రూ. 50 లక్షలు. 5 లక్షల కంటే అధిక జనాభా ఉన్న ప్రాంతాల్లో బార్లకు రూ. 75 లక్షలు.

## స్వయంభూ గౌరీశ్వరస్వామి హుండీ లెక్కింపు



హుండీ ఆదాయం లెక్కిస్తున్న అధికారులు

చోడవరం : చోడవరం స్వయంభూ గౌరీశ్వరస్వామి ఆలయ హుండీ ఆదాయాన్ని దేవాదాయశాఖ అధికారులు గురువారం లెక్కించారు. 3 నెలలకు కార్తీక మాసంతో కలిపి రూ,1.85, 772 హుండీ ఆదాయం రాగా కార్తీక మాసం 4 సోమవారంలు, కార్తీక పౌర్ణమి టిక్కెట్ రూ, 65,872 రూపాయలు ఆదాయం వచ్చినట్లు అధికారులు తెలిపారు. దేవాదాయశాఖ ఇన్స్పెక్టర్ వి.శ్రీనివాసరాజు పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో ఈవో ఎస్.వి.వి. సత్యనారాయణమూర్తి, ఆలయ ప్రధాన అర్చకులు కొడమంచిలి గణేష్, అర్చకులు చలపతి రావు, శ్రీనివాస్, శ్రీ హరి సేవకులు, దేవాదాయ శాఖ సిబ్బంది, భక్తులు తదితరులు పాల్గొన్నారు.





ఆంధ్రా యూనివర్సిటీలో డిస్టన్స్ ఎడ్యుకేషన్ లో సీనియర్ అసిస్టెంట్గా పదవి విరమణ చెందిన గుంటూబోయిన మల్లికార్జున్(మల్లిక్) శుక్రవారం విశాఖ వైసీపీ నగర అధ్యక్షుడు వంశీకృష్ణ శ్రీనివాస్ డిస్టన్స్ ఎడ్యుకేషన్ కన్వెన్షన్ హాల్లో ముఖ్య అతిథిగా పాల్గొని పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపారు. వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా ప్రభుత్వ ఉద్యోగంలో సేవలు అందించి, ఇకపై కుటుంబంతో సుఖ సంతోషాలుతో గడపాలిని అన్నారు. కార్యక్రమంలో మాజీ మేయ రమణి, పల్లా దుర్గారావు, అధిక సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రారంభమైన విశాఖ బాలోత్సవం

## అలరించిన అకడమిక్ ఈవెంట్స్, సాంస్కృతిక కార్యక్రమాలు




విశాఖపట్నం : శుక్రవారం నుంచి 3 రోజులపాటు జరిగే బాలోత్సవం ఉదయం ప్రారంభమైంది. దీనికి ముఖ్య అతిధులు మరియు ఆహ్వాన సంఘం సభ్యులు వి.ఎం.ఆర్.డి.ఏ ఛైర్మెన్ ద్రోణం రాజు శ్రీనివాసరావు, పైడా సంస్థలు కృష్ణ ప్రసాద్, పూర్వ ఆచార్యులు బలమోహన్ దాసు, ఎస్.సునీల్ రెడ్డి, రిటైర్డ్ జయింట్ డిప్యూటి డైరెక్టర్, నరవ ప్రకాష్, బాల వికాసఫౌండేషన్, ఇందిర వద్దమాని, ప్రెసిడెంట్ రోటరీ క్లబ్ పోర్ట్, ఏ. యు. హై స్కూలు హెడ్ మాష్టర్ చంద్రకళ పాల్గొన్నారు. వైజాగ్ చిల్డ్రెన్స్ క్లబ్ ఆర్గనైజర్లు సుధ, మనీషా, రాజేశ్వరి, రాణి, భావన, గౌతమ్, తులసీ రామ్, సంజయ్, స్వప్న, ప్రశాంత్, అహల్య మొదలైన వారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్జీలుగా ప్రజా నాట్య మండలి కళాకారులు, వివిధ సంస్థల ప్రావీణ్యులు, స్కూలు టీచర్లు పాల్గొన్నారు. సైన్సు జడ్జీలుగా జన విజ్ఞాన వేదిక కార్యకర్తలు పాల్గొన్నారు. పెద్ద ఎత్తున పిల్లలు పాల్గొన్నారు. మొదటి రోజు 1500 మంది పాల్గొన్నారు. 130 పాఠశాలల నుండి పాల్గొన్నారు. మొదటి రోజు అకడమిక్ ఈవెంట్స్ 16 రకాలు, సాంస్కృతిక అంశాలు 11 రకాలు జరిగాయి. స్కూలు ఉపాధ్యాయులు మరియు కొందరు తల్లిదండ్రులు స్వయంగా తీసుకుని వచ్చారు.

# సైన్స్‌పై ఆసక్తికి 6నుంచి ఇన్‌స్పైర్ శిబిరం

## పాఠశాల విద్యార్థులకు శాస్త్రవేత్తలతో ప్రసంగాలు

సాగర్‌నగర్ : సైన్స్ పట్ల విద్యార్థులలో ఆసక్తిని పెంచడానికి భారత ప్రభుత్వ శాస్త్ర సాంకేతక విభాగం (డిఎస్‌టి) ఆధ్వర్యంలో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో డిసెంబర్ 6 నుంచి 10వ తేదీ వరకు "ఇన్‌స్పైర్ " పేరిట కళాశాల విద్యార్థులకు ఇంటర్న్‌షిప్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎమ్.శరత్ చంద్రబాబు తెలిపారు. ఉత్తరాంధ్ర జిల్లాలలోని పాఠశాల విద్యార్థులకు ప్రముఖ శాస్త్రవేత్తల ప్రసంగాలను వినే అవకాశంతో పాటు తమ సందేహాలను నివృత్తిచేసుకొనే అరుదైన అవకాశం ఈ కార్యక్రమం ద్వారా లభిస్తుందన్నారు. భౌతిక, రసాయనిక, గణిత శాస్త్రాలతో పాటు జీవ శాస్త్రాలపై దేశంలో పరిశోధనా సంస్థల నుంచి శాంతి స్వరూప్ భట్నాగర్ అవార్డు గ్రహీతలు, బాబా అణుశక్తి పరిశోధనా కేంద్రం శాస్త్రవేత్తలు, ప్రముఖ విశ్వవిద్యాలయాల వైస్ ఛాన్సలర్‌లతో ప్రసంగాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు.

ఈ ఏడాది ఇన్‌స్పైర్ కార్యక్రమానికి ప్రముఖ శాస్త్రవేత్తలు ప్రొఫెసర్ జి.డి.శర్మ (బిలాస్‌పూర్ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్), డాక్టర్ సందీప్ బసు(బార్క్ రేడియేషన్ మెడిసిన్ సెంటర్ శాస్త్రవేత్త), డాక్టర్ భక్తి బసు (బార్క్ మాలిక్యూలర్ బయాలజీ శాస్త్రవేత్త), ప్రొఫెసర్ డి.బి.రామాచారి (కెటాలసిస్ లేబోరేటరీ శాస్త్రవేత్త ), ప్రొఫెసర్ శర్మిష్ఠ బెనర్జీ (బయోకెమిస్ట్రీ శాస్త్రవేత్త), ప్రొఫెసర్ ఎన్.జనార్ధనరాజు (న్యూఢిల్లీ జేఎన్‌యు పర్యావరణ శాస్త్రవేత్త), ప్రొఫెసర్ ఎస్.కె.మెహతా (పంజాబ్ యునివర్సిటీ రసాయన శాస్త్రవేత్త), ప్రొఫెసర్ ఎ.బెహరా (ఎన్ఐటి రూర్కెల గణిత శాస్త్రవేత్త), ప్రొఫెసర్ ఎ.సుబ్రహ్మణ్యం (ఐఐటి మద్రాస్ భౌతిక శాస్త్రవేత్త), ప్రొఫెసర్ పి.బి.కవికిషోర్ (ఉస్మానియా విశ్వవిద్యాలయం) హాజరై ప్రసంగిస్తారని తెలిపారు.

***200 మంది విద్యార్థులకు అవకాశం :***

భారత ప్రభుత్వ శాస్త్ర సాంకేతిక విభాగం (డిఎస్‌టి) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం పూర్తిగా పాఠశాల విద్యార్థులకు నిర్దేశించినదని ప్రిన్సిపాల్ తెలిపారు.10వ తరగతిలో 90 శాతం పైన మార్కులు సాధిస్తున్న విద్యార్థులు, ఇంటర్‌లో సైన్స్ కోర్సులు అభ్యసిస్తున్న వారు ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి అర్హులని ఆయన వెల్లడించారు .కేవలం 200 మంది విద్యార్థులకు మాత్రమే డిఎస్‌టి నిభంధనల ప్రకారం ప్రవేశం ఉంటుందని తెలిపారు. ఐదు రోజులు పాటు జరిగే ఇన్‌స్పైర్ కార్యక్రమంలో పాల్గొనే దూర ప్రాంత విద్యార్థులకు ఉచిత బోజన, వసతి సధుపాయం కల్పిస్తున్నామన్నారు. ఆసక్తి గల విద్యార్థులు గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్‌ను సంప్రదించాల్సిందిగా సూచించారు.

# అప్పన్నహుండీ లెక్కింపు

# 1 కోటి 58లక్షల 63 వేల ఆదాయం



సింహాచలం : శ్రీ వరహాలక్ష్మీనరసింహస్వామి వారి హుండీ లెక్కింపు శుక్రవరంనాడు దేవస్థానం అధికారులు చేపట్టారు భక్తులు 30 రోజులుకు 1 కోటి 58 లక్షల 63వేల 741 ఆదాయం నగదురూపంలో చేకూరగా బంగారం 0.087. 300 గ్రాములు వెండి 12.130.000 కేజీ లు విదేశీ కరెన్సీ యూఎస్ఏ 84డాలర్లు అస్ట్రేలియా 20 డాలర్లు సింగపూర్ 2 డాలర్లు ఇంగ్లాండ్ 10 డాలర్లు సెంట్రల్ బ్యాంక ఆఫ్ ఖతార్ 2రియాధ్ బాంక్ అఫ్ మలేషియా 15ఆర్ఎం చేకూరాయి ఈ లెక్కింపు కార్యక్రమం దేవస్థాన ఈ ఓ ఎం వెంకటేశ్వరరావు పర్యవేక్షణలో సిబ్బంది మరియు స్వచ్ఛంద సేవకులు తదితరులు లెక్కింపులో పాల్గొన్నారు.

# అప్పన్నను దర్శించుకున్న అలనాటి నటి రోజారమణి



సింహాచలం: సింహాద్రిపై కొలువు తీరివున్న వరాహా లక్ష్మీనా రసింహ స్వామివారిని అలనాటి నటి రోజారమణి మరియు నిర్మాత ఏ కుమార్ శుక్రవారం నాడు దర్శించుకున్నారుసింహగిరి కి చేరుకున్న వీరికి ఆలయ అధికారులు సంప్రదాయ బద్దంగా ఘనస్వాగతం పలకగా తొలుత కప్పస్థంభం ఆలింగనం చేసుకోగా అంతరాలయంలో స్వామి వారికి తమ గోత్ర నామాలతో ప్రత్యేక పూజలు చేయించారు. దర్శనాంతరం వేద పండితులు ఆశీర్వచనం పలికారు. అలయ ఈ ఓ ఎం వేంకటేశ్వర రావు స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి తీర్ధ ప్రసాదలు అందజేశారు. అనంతరం రోజారమణి ఈ ఓ తో కలిసి రావి మొక్కలు నాటారు.

# బాక్సర్ అరుణకు ఆర్థిక సాయం



విశాఖపట్నం: బాక్సర్ అరుణకు హెల్ప్ హెూమ్ లాండ్, హైదరాబాద్ సాఫ్ట్ వేర్ ఉద్యోగులు రూ. 35,000/-, ఈస్ట్ గోదావరి డివిజనల్ అకౌంట్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ వారు రూ. 8,000/-, ఆజాద్ వెల్ఫేర్ అసోసియేషన్, పెద్దవీది వారు రూ. 5,000/మరియు జస్ట్ డు ఇట్ వెల్ఫేర్ అసోసియేషన్ వారు రూ. 2,000/- మొత్తం రూ 50,000/- ఆర్థిక సహాయాన్ని జి.ఎస్.టి. అడిషనల్ కమీషనర్ సాధు నరసింహారెడ్డి చేతులమీదుగా అందజేసారు.

శ్రీలంకలోని కొలాంబోలో జరగనున్న ఇంటర్నేషనల్ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్ కి ఎంపికయిన బాక్సర్ అరుణ ఆర్థిక సమస్యలతో అక్కడకు వెళ్ళడానికి ఇబ్బంది పడుతున్న నేపధ్యంలో ఈ సహాయం చేసారు. గతంలో మనకోసం మనం గ్రూపు, రావి వలస మరియు జస్ట్ డూ ఇట్ గ్రూపులు విరాళాలు సేకరించి అందిన మొత్తం రూ. 87,000లు జి.ఎస్.టి. అడిషనల్ కమీషనర్ సాధు నరసింహారెడ్డి, చేతులమీదుగా అరుణకి అందజేసారు.

# మహిళలను రక్షించుకుందాం..

## టోల్‌ఫ్రీ నెంబర్లను వినియోగించండి.. వెస్ట్ జోన్ ఎసిపి స్వరూప రాణి



విశాఖపట్నం: సేవ్ ఉమెన్ మహిళా రక్షణకు ఉద్దేశించిన పోలీస్ టోల్ ఫ్రీ నెంబర్లు తప్పని సరిగా ఉపయోగించుకోండి పోస్టర్‌ను విడుదల చేసిన వెస్ట్ జోన్ ఎసిపి స్వరూప రాణి . ప్రియాంక రెడ్డి హత్య అందరిని కలచివేస్తున్నది. నిస్సహాయ స్థితిలో ప్రియాంక ఉత్తరాంధ్ర రాష్ట్రీయ సమితి ఆంధ్రయూనివర్సిటీ, విశాఖపట్నం వెనుకబాటును జయిద్దాం తన సోదరికి ఫోన్ చేసింది. 3 నిమిషాలకు పైగా మాట్లాడింది. కాని సహాయానికి సంబంధించి ఉన్న టోల్ ఫ్రీ నంబర్లకు ఫోన్ చేయాలన్న తలంపు రాకపోవడం దురదృష్టకరం.

టోల్ ఫ్రీ నెంబర్లు 112, 100, 1090, 181, 1091 లలో ఏదో ఒకదానికి ఫోన్ చేసి ఉంటే ప్రియాంకరెడ్డి ఉదంతం విషాదాంతం అయ్యేది కాదు. సత్వర సాయం అవసరమైన సందర్భంలో రక్షణకు ఉద్దేశించిన టోల్ ఫ్రీ ఫోన్ నంబర్ల పట్ల అవగాహన కల్పించాల్సిన అవసరం ఉంది. ముఖ్యంగా అమ్మాయిలు టోల్ ఫ్రీ నంబర్లు సేవ్ చేసుకోవలసి ఉంది. ఉత్తరాంధ్ర రాష్ట్ర సమితి అధ్యక్షుడు రాజు గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సేవ్ ఉమెన్, మహిళా రక్షణ కొరకు ఏర్పాటు చేసిన పోలీసు టోలీ నెంబర్లను మహిళలందరికీ అవగాహన కల్పించేందుకు పోస్టర్‌ను శుక్రవారం ఏసీపీ స్వరూప రాణి విడుదల చేశారు ,

బస్టాండ్‌లో కాలేజీ పరిసర ప్రాంతాల్లో, మహిళలు యువతులు సంచరించే ప్రదేశాల్లో టోల్ ఫ్రీ నెంబర్లు గురించి అవగాహన కల్పిస్తామని తెలియజేశారు

కార్యక్రమంలో మహిళా నాయకులు స్వర్ణ, సుజాత, వరలక్ష్మి, ఈశ్వరి, బీసీ నాయకులు లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థినికి అభినందన

## ఎన్‌సిసి డిడిజి కమండేషన్ అవార్డు సాధించిన గీతిక



ఆంధ్ర విశ్వకళాపరిషత్ : ఆంధ్రవిశ్వవిద్యాలయం మహిళా ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థిని ఎస్.గీతిక రాష్ట్ర స్థాయిలో ఎన్‌సిసి విద్యార్థులకు అందించే డిడిజి కమండేషన్ అవార్డును సాధించింది. విశాఖ జిల్లా నుంచి అత్యుత్తమ సేవలతో గీతిక ఈ అవార్డును సాధించింది. ఇటీవల హైదరాబాదులో జరిగిన కార్యక్రమంలో ఎన్‌సిసి డిడిజి ఎయిర్ కమాండర్ ఎన్.ఎన్ రెడ్డి నుంచి అవార్డును స్వీకరించింది. ఈ సందర్భంగా గీతికను వర్సిటీ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాదరెడ్డి అభినందించారు. విద్యతో పాటు క్రీడలు, ఎన్‌సీసీ, ఎస్ఎన్ఎస్, కళలు తదితర రంగాలలో విద్యార్థినులు రాణించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో మరిన్ని అవార్డులు సాధించాలని సూచించారు.

# వాలంటీరీ అభ్యర్థులకు జాయినింగ్ ఆర్డర్లు అందజేత

## వైకాపా ఉత్తర నియోజకవర్గం సమన్వయ కర్త కె.కె.రాజు



సీతమ్మధార : విశాఖ ఉత్తర నియోజకవర్గం లోని 11, 12, 13, 14 వార్డులకు సంబంధించి వాలంటిరీలుగా సెలెక్ట్ అయిన అభ్యర్థులకు విశాఖ ఉత్తర నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో నియామక ఉత్తర్వులను విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు అందజేశారు. ఈ కార్యక్రమంలో GVMC అధికారులు, వైకాపా నాయకులు జి.వి.రమణి, సారిపల్లి గోవింద్,బొడ్డు ఎర్రునాయుడు, గుడ్ల భాస్కర్ రెడ్డి,యస్. పద్మారెడ్డి,మధులత నాయుడు,కొణతాల రేవతిరావు,సింగంపల్లి దేముడు,యన్.ఉదయ్ భాస్కర్,గద్రేటి రవిబాబు, అశోక్ రెడ్డి, సుశీల, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు సంక్షేమ కార్యక్రమాల అమలుపై ఆరా

చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం( సి.ఆర్.పి.ఎఫ్.),కర్నూలు జిల్లా ఫోరమ్ ఆధ్వర్యంలో గురు, శుక్రవారాల్లో పెద దోర్నాల, మంత్రాలయం, కర్నూల్ అర్బన్, ఎమ్మిగనూరు లోని జిల్లా పరిషత్ పాఠశాలలు, ప్రభుత్వ సంక్షేమ హాస్టల్ ను ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షుడు,డాక్టర్ గొండు సీతారాం సందర్శించి, అక్కడి విద్యార్థుల నుండి ప్రభుత్వం త్వరలో అమలు జరపనున్న అమ్మ ఒడి పథకంలో పేర్లు నమోదు, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు పై సమాచారం అడిగి తెలుసుకున్నారు

తాము సందర్శించిన పాఠశాలలు, హాస్టళ్లలో నెలకొన్న వివిధ సమస్యలను సీఎం ,విద్యా శాఖల మంత్రులతో పాటు సంబంధిత శాఖల ఉన్నతాధికారుల దృష్టికీ తీసుకు వెళ్లడంతో పాటు పరిష్కార మయ్యేవరకు విద్యార్థుకు వెన్ను దన్నుగా ఉంటామన్నారు డాక్టర్ గొండు సీతారాం, రాష్ట్ర అధ్యక్షుడు, చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం...


**రక్షణ మంత్రిత్వ శాఖ**

**నావల్ డాక్‌యార్డు, విశాఖపట్నం**

**(టెలిఫోన్: 0891 2816350, 6366 ఫ్యాక్స్: 0891 2816688)**

**ఇ-టెండరు ప్రకటన**

కోటింగ్ నెం. **ఆర్‌పివైపి/ఎస్ఇఆర్/19-20/078**

1. ఎన్‌డి (వి) వద్ద డ్రైన్లకు శుభ్రం చేయుటకు మరియు తెల్లగా ఉతకడానికి సేవల కొరకు అవుట్‌సోర్సింగ్‌కు డిజిటల్ సీల్డ్ టెండర్లను ఇ-ప్రొక్యూర్‌మెంట్ పద్ధతి ద్వారా ఆహ్వానిస్తున్నారు.

2. ఇ-టెండరు డాక్యుమెంట్లు వెబ్‌సైటు: **www.defproc.gov.in** నుంచి డౌన్‌లోడ్ చేసుకోగలరు. ధరావత్తు జమ క్రింద **రూ. 1,61,100/-**లకై ఏదేని జాతీయ బ్యాంకు నుంచి తీసిన డిమాండ్ డ్రాఫ్టును ఆఫ్‌లైను డాక్యుమెంటుతో జతచేసి పంపవలెను.

3. **ప్రి-బిడ్డు సమావేశం:** ఎమ్‌డిఎస్ విభాగము వద్ద 02 డిసెంబరు 19/1030 గం.లకు **ఎంసిడబ్ల్యూ విభాగం వద్ద** టెండర్లు వేయదలచు సంస్థలు ప్రి-బిడ్డు సమావేశానికి హాజరు కాగలరు. సమావేశమునకు హాజరు కానిచో సంస్థలు టెండరులో పాల్గొనేందుకు అనర్హులు.

4. ఆఫ్‌లైను సీలు చేసిన టెండర్లు **"ఎమ్‌వైపి"** అన్ని మార్కు చేసి నేవల్ డాకుయార్డు విశాఖపట్నం యొక్క విజయ్‌నగర్ గేటు వద్ద గల బాక్సులో వేయుటగాని లేదా ఈ కార్యాలయానికి **14 డిసెంబరు 19 (1830 గం.లు)** లోపు చేరేలా రిజిష్టరు పోస్టు ద్వారా పంపగలరు.

**davp 10702/11/0201/1920** **డిజిఎమ్ (ఆర్‌పి)**

**రక్షణ మంత్రిత్వ శాఖ**

**నావల్ డాక్‌యార్డు, విశాఖపట్నం**

**(టెలిఫోన్: 0891 2816350, 6366 ఫ్యాక్స్: 0891 2816688)**

**ఇ-టెండరు ప్రకటన**

కోటింగ్ నెం. **ఆర్‌పివైపి/ఓటిఆర్/15-16/389(ఎ)**

1. ఎన్‌డి(వి) వద్ద ఇ-ప్రొక్యూర్‌మెంట్ పద్దతి ద్వారా డిజిటల్ సీల్డ్ టెండర్లను ఆహ్వానిస్తున్న సందర్భంగా ఎనర్జీ బ్లాక్, ఇసిఇ విభాగం వద్ద బిసిఎఫ్‌కు ఎలక్ట్రొలైట్ ప్రిపరేటరీ సిస్టం కొరకు యాసిడ్, ఎలక్ట్రొలైట్, డిఎం వాటర్ & ఎయిర్ సర్వీస్ లైన్లకు మరమ్మతులు/పునరుద్దరణ మరియు ఫిట్‌మెంట్ చేయుట.

2. ఇ-టెండరు డాక్యుమెంట్లు వెబ్‌సైటు: **WWW.DEFPROC.GOV.IN** నుంచి డౌన్‌లోడ్ చేసుకోగలరు. ధరావత్తు జమ క్రింద **రూ. 56,800/-**లకై ఏదేని జాతీయ బ్యాంకు నుంచి తీసిన డిమాండ్ డ్రాఫ్టును ఆఫ్‌లైను డాక్యుమెంటుతో జతచేసి పంపవలెను.

3. **ప్రి-బిడ్డు సమావేశం:** ఎమ్‌డిఎస్ విభాగము వద్ద 02 డిసెంబరు 19/1030 గం.లకు **ఎంసిడబ్ల్యూ విభాగం వద్ద** టెండర్లు వేయదలచు సంస్థలు ప్రి-బిడ్డు సమావేశానికి హాజరు కాగలరు.

4. ఆఫ్‌లైను సీలు చేసిన టెండర్లు **"ఎమ్‌వైపి"** అన్ని మార్కు చేసి నేవల్ డాకుయార్డు విశాఖపట్నం యొక్క విజయ్‌నగర్ గేటు వద్ద గల బాక్సులో వేయుటగాని లేదా ఈ కార్యాలయానికి **14 డిసెంబరు 19 (1830 గం.లు)** లోపు చేరేలా రిజిష్టరు పోస్టు ద్వారా పంపగలరు.

**davp 10702/11/0202/1920** **డిజిఎమ్ (ఆర్‌పి)**

**ఉత్తర రైల్వే**

**ఇ-ప్రొక్యూర్‌మెంటు పద్ధతి ద్వారా టెండర్ల ఆహ్వానం**

ప్రిన్సిపల్ చీఫ్ మెటీరియల్ల మేనేజర్, ఉత్తర రైల్వే న్యూఢిల్లీ-110001 వారు ఇ-ప్రొక్యూర్‌మెంట్ విధానంపై భారతరాష్ట్రపతి తరపున దిగువ ఐటమ్‌ల సరఫరా కొరకు టెండర్లను ఆహ్వానిస్తున్నారు.

| క్ర.సం | టెండరు నెం. | సంక్షిప్త వివరణ | పరిమాణం | గడువు తేదీ |
|---|---|---|---|---|
| 01 | 11191076ఎ | కోచి కొరకు స్టెయిన్‌లెస్ స్టీల్ టి ఎయిర్ బ్రేక్ పైప్ | 4582 ఎంటిఆర్ | 30.12.19 |
| 02 | 05193196 | ఇంధనపు ఫింగర్ అస్లే | 400 నెం.లు | 31.12.19 |
| 03 | 08191528సి | టైప్, స్టైల్‌లో రిలే, ఎసి ఇమ్యూనైజ్డ్ ప్లగ్ | 805 నెం.లు | 31.12.19 |
| 04 | 09192488 | బిఎల్‌సి వాగన్ కొరకు సెంటర్ పివోట్ టాప్ | 2007 నెం.లు | 31.12.19 |
| 05 | 07195001 | శతాబ్ధి కోచ్‌కు సిట్లు కొరకు సరఫరా | 1 సెట్లు | 03.01.20 |
| 06 | 07193458 | ఎల్‌హెచ్‌బి కోచ్‌ల కొరకు ప్రైమరి వెర్టికల్, డంపర్ | 5847 నెం.లు | 03.01.20 |
| 07 | 08191082 | కీ లాక్ 'ఇ' టైప్ | 2000 నెం.లు | 03.01.20 |
| 08 | 07193461 | ఎల్‌హెచ్‌బి కోచ్‌ల కొరకు యావ్ డంపర్ | 1266 నెం.లు | 06.01.20 |
| 09 | 07190298 | ఫ్లెక్సిబుల్ కేబుల్ పూర్తి విధానం | 87 సెట్లు | 08.01.20 |

గమనిక : 1. అమ్మకందారులు పూర్తి వివరాలను ఐఆర్ఇపిఎస్ సైట్ **www.ireps.gov.in** లో డౌన్ లోడ్ చేసుకొనవచ్చును. 2. మాన్యువల్ ఆఫర్లు అంగీకరించబడవు

**టెండరు ప్రకటన నెం.: 17/2019-2020 తేది: 29.11.2019** **3845/19**

**వినియోగదారులకు చిరునవ్వుతో సేవలు**


# క్రీడలతో మెరుగైన ఆరోగ్యం

విశాఖపట్నం : వైజాగ్ జర్నలిస్టుల ఫోరం ఆధ్వర్యంలో సిఎంఆర్, విస్టా సహకారంతో నిర్వహిస్తున్న ఇంటర్ మీడియా స్పోర్ట్స్ మీట్‌లో బాగంగా క్రికెట్ పోటీలు అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగుతున్నాయి. పోర్టు మైదానం వేదికగా శుక్రవారం ఆరు జట్లు మధ్య మూడు మ్యాచ్‌లు నిర్వహించారు. ఈ పోటీలను ఇండియన్ రైల్వే బాక్సింగ్ కోచ్ దుర్గాప్రసాద్, విశాఖ రైల్వే బాక్సింగ్ కోచ్ ఆదినారాయణ లు ముఖ్య అతిధిలుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ సమాజం కోసం శ్రమించే జర్నలిస్టులకు క్రీడలు అత్యంత అవసరం అన్నారు. దీని వలన మెరుగైన ఆరోగ్యం తో పాటు అపారమైన ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవడానికి అవకాశలు ఏర్పాడుతా యన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన వైజాగ్ జర్నలిస్టుల ఫోరం అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ తమ పాలకవర్గం హయంలో సభ్యులు సంక్షేమంతొ పాటు రాష్ట్ర స్థాయి ఇంటర్ మీడియా స్పోర్ట్స్ కూడా క్రమం తప్పకుండా నిర్వహిస్తూ వస్తున్నామన్నారు. విజెఎఫ్ కార్యదర్శి సోడిశెట్టి దుర్గారావు మాట్లాడుతూ అందరి సహకారంతో ఆయా కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించడం జరుగుతుందన్నారు.

# అనధికార మద్యం దుకాణాలపై దాడులు



సబ్బవరముః ప్రొహిబేషన్ మరియు ఏక్సైజ్ శాఖ ఇన్‌స్పెక్టర్ ,సబ్ ఇన్‌స్పెక్టర్ మరియు సిబ్బంది కలిసి పరవాడ మరియు తాణాం గ్రామంలో అనధికార మద్యం దుకాణాలపై శుక్రవారము దాడులు చేసారు. ఈ దాడుల్లో గొరుపూటి హేమ పవన్ కుమార్ ,పైల అప్పారావు ఇద్ధరు వ్యక్తులు మద్యం అమ్ముతూ పట్టుబడినారు. ఇరువురు వద్ద నుండి 43 మద్యం బాటిళ్ళును ఒక ద్వీచక్ర వాహనాన్ని సీజ్ చేసివారిపై కేసులు నమోదు చేసారు. ఈ దాడులు చేసిన వారిలో ఏస్ ఐ కె.రాజారావు, హెచ్ సి ఏన్ .కొండలరావు, ఇసి నాయుడు, కుమార్ తదితర్లు పాల్గోన్నారు.

# విజయభాను

## సంపాదకీయం

### స్వాభిమానాన్ని కాపాడుకోవాలి

కళాకారులకు స్వేచ్ఛ ఉంటుంది. ప్రతి సామాజికవర్గం తన స్వాభిమానాన్ని కాపాడుకోగలుగుతుంది. ఒకరి స్వేచ్ఛ మరొకరికి ప్రతిబంధకంగా మారకుండా అనేక ఏర్పాట్లు ప్రజాస్వామిక వ్యవస్థలో ఉంటాయి. దేనినీ లెక్క చేయకుండా దేశాన్ని ఇష్టం వచ్చినట్టు శాసిస్తామంటే ఆటవిక న్యాయం అమలులో ఉన్నట్టు. దేశంలో చట్టబద్ధపాలన సాగుతున్నదనీ, భావ వ్యక్తీకరణ స్వేచ్ఛకు హామీ ఇస్తున్నామనీ నిరూపించుకోవలసిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపైన, అధికార పార్టీ పైన ఉన్నది. స్వతంత్ర భారతం గణతంత్రమనీ, ప్రజాస్వామిక వ్యవస్థ అనీ రాజ్యాంగబద్ధంగా ప్రకటించుకొని అరువై ఎనిమిది ఏండ్లవుతున్నది. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఏడు దశాబ్దాల అంతర్జాతీయ పరిణామాలు గమనించినా, ఆంతరంగిక పరిస్థితులు తలుచుకున్నా- మనం ఒక ప్రజాస్వామిక వ్యవస్థగా నిలబడటమే, రాజ్యాంగబద్ధ పాలన సాగించుకోవడమే గొప్ప విజయంగా చెప్పుకోవచ్చు. ఎన్నో దేశాలు ఇంకా మతవాదపు చీకటి వ్యవస్థల్లో మగ్గిపోతున్నాయి. అక్కడ నోరు విప్పడమే రాజద్రోహం కింద లెక్క. ఇంకెన్నో దేశాలు స్వాతంత్ర్యం వచ్చినట్టే కానీ, ఎక్కువ కాలం సైనిక పాలనల్లోనో, సంక్షోభంలోనో కూరుకుపోయాయి. ఇందుకు మన పొరుగుదేశాలే ఉదాహరణ. కానీ మన నవ భారతం ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్యంగా వర్ధిల్లుతున్న ది. పాశ్చాత్య దేశాలకు దీటుగా, సంక్షేమ రాజ్యంగా, వ్యక్తి స్వేచ్ఛకు పట్టం గట్టే ప్రజాస్వామిక వ్యవస్థగా నిలదొక్కుకోగలుగడం దేశ ప్రజలు గర్వించదగిన విషయం. దేశ వ్యాప్తంగా భిన్న అస్తిత్వాలను గుర్తిస్తూ, విభిన్న ఆకాంక్షలను తీరుస్తూ, బహుళత్వాన్ని అంగీకరిస్తూ ఇంకా ఈ దేశం నిలబడ్డదీ అంటే అందుకు ఈ దేశ ప్రజలు అభినందనీయులు. కానీ గణతంత్రాన్ని ఘనంగా జరుపుకుంటున్న ఈ రోజున దేశంలో చోటు చేసుకుంటున్న హింసోన్మాద పోకడలు ఆందోళన కలిగిస్తున్నాయి. పద్మావత్ సినిమాపై కొన్ని రాష్ట్రాలలో సాగుతున్న దౌర్జన్యకాండ ఈ చేదు వాస్తవాన్ని పదేపదే గుర్తుచేస్తున్నది. భావ స్వేచ్ఛను గౌరవించాలనే స్పృహ లేకుండా కొన్ని ఉన్మాద మూకలు చెలరేగిపోతుంటే, చట్టబద్ధ పాలనను సాగించవలసిన రాష్ట్ర ప్రభుత్వాలు పరోక్ష మద్ద తు ఇస్తున్నాయనే విమర్శలకు తావిస్తున్నాయి. సుప్రీంకోర్టు భావ స్వేచ్ఛకు అడ్డంకులు సృష్టించకూడదని అభిప్రాయపడి, పద్మావత్ సినిమా పై నిషేధాన్ని ఎత్తివేసింది. సుప్రీంకోర్టు ఆదేశాన్ని అమలు చేయడం కేంద్ర, రాష్ట్రాల బాధ్యత. అయినప్పటికీ దేశవ్యాప్తంగా సినిమా విడుదలకు నోచుకోని పరిస్థితి నెలకొన్నది. మధ్యప్రదేశ్, రాజస్థాన్, గుజరాత్, గోవా రాష్ట్రాలలో సినిమా ప్రదర్శించలేమని ప్రదర్శనశాలల యజమాను లు స్పష్టం చేశారు. బీహార్‌లో కూడా సినిమా ప్రదర్శించలేని దుస్థితి.

ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, గుజరాత్, మహారాష్ట్రతో పాటు దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాలలో బెదిరింపులు, దాడులు యథేచ్ఛగా సాగుతున్నాయి. హర్యానా రాష్ట్ర పరిధిలోని- ఢిల్లీ శివారు ప్రాంతం గుర్‌గాంలో బడిపిల్లల బస్సుపై దాడి జరిగిందంటే ఉన్మా దం ఏ స్థాయికి చేరుకున్నదో అర్థం చేసుకోవ చ్చు. ఎక్కడైతే బీజేపీ అధికారంలో లేదా ప్రాబల్యంలో ఉన్నదో ఆయా రాష్ట్రాల్లోనే సిని మా ప్రదర్శించలేని పరిస్థితులు ఉన్నాయి. బీజేపీకి చెందిన నేతలే సినీ దర్శకుడి తలకు వెలకట్టి, రెచ్చగొట్టడం ఏ విధంగా సమర్థనీయం కాదు. కథానాయిక ముక్కు కోస్తే నజరానా ఇస్తామని బహిరంగంగా ప్రకటించడాన్ని బట్టి దేశంలో పరిస్థితి ఎంత దిగజారిందో తెలుస్తున్నది. ఇంత అరాచకం సాగుతున్నా కేంద్రప్రభుత్వం మూకలకు మద్దతుగా మాట్లాడటం బాధ్యతారాహిత్యమే. కేంద్ర మంత్రి వి.కె. సింగ్ సినిమా కథపై అభ్యంతరాలు చెబుతూ నిరసనకారులతో చర్చలు జరుపాలని ఈ దశలో సూచించడం పరోక్షంగా అల్లరిమూకలకు మద్దతు ఇవ్వడమే. సినిమా విడుదల కావడానికి అనుకూల పరిస్థితులు నెలకొల్పవలసిన బాధ్యత అన్ని రాష్ట్ర ప్రభుత్వాల మీదా ఉన్నది. పరోక్ష ఒత్తిడుల మూలంగా సినిమా విడుదల కావడం లేదంటే అది రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యమే. రాజ్యాంగబద్ధ పాలన సాగించలేని ప్రభుత్వాలకు కొనసాగే అర్హత లేదు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ కూడా ఈ పరిస్థితికి బాధ్యత వహించలసిందే.

వందల కోట్లు వ్యయం చేసి సినిమా తీసినప్పుడు, సెన్సార్‌బోర్డు అడ్డు చెబుతుందా? ప్రజానీకం ఆమోదిస్తుందా అనే అనేక విషయాలను బేరీజు వేసుకుని చూస్తారు. ప్రజల మనోభావా లు దెబ్బతీసే విధంగా ఉన్నా, సామాజిక నీతికి భంగకరంగా ఉన్నా ఆ సినిమాను నిలిపివేయడానికి అవకాశం ఉంటుంది. చట్టపరంగా చర్య తీసుకునే అవకాశాలు ప్రభుత్వానికి ఉంటాయి.

### ఉమ్మడి నల్లొండ జిల్లాల్లో విశాఖ శ్రీ శారదాపీఠాధిపతి ఉత్తరాధికారి

# హిందూ ధర్మ ప్రచారయాత్ర ప్రారంభం

- యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయాన్ని దర్శించుకున్న శ్రీ స్వాత్మానందేంద్ర
- స్వామిజీకి ఘనస్వాగతం పలికిన అర్చకులు, అధికారులు - యాదాద్రి ఆలయ నిర్మాణ పనులను పరిశీలించిన స్వామిజీ
- అద్భుత కట్టడమంటూ తెలంగాణ ప్రభుత్వంపై ప్రశంసలు



యాదాద్రి : భారతదేశంలోనే గొప్ప ఆధ్యాత్మిక, దివ్యధామంగా యాదాద్రి విరాజిల్లబోతుందని విశాఖ శ్రీ శారదాపీఠం ఉత్తరాధికారి శ్రీ శ్రీ శ్రీ స్వాత్మానందేంద్ర సరస్వతి ఆకాంక్షించారు. నవంబర్ 29, శుక్రవారం నాడు శ్రీ స్వాత్మానందేంద్ర సరస్వతి స్వామివారి తెలంగాణ హిందూ ధర్మ ప్రచారయాత్ర ఉమ్మడి నల్లొండ జిల్లాలో ప్రారంభమైంది. యాత్రలో భాగంగా శ్రీ స్వాత్మానందేంద్ర స్వామి ప్రసిద్ధ పుణ్యక్షేత్రం యాదాద్రిని దర్శించుకున్నారు. అర్చకుల వేదమంత్రోచ్చారణల మధ్య శ్రీ స్వాత్మానందేంద్రకు ఆలయ ప్రధాన అర్చకులు, ఈవో గీత, ప్రధాన స్థపతి డాక్టర్ ఆనందాచారి వేలు, ఆర్ట్ డైరెక్టర్ ఆనంద్ సాయి తదితరులు పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు.

బాలాలయంలో శ్రీ లక్ష్మీ నరసింహస్వామిని దర్శించుకున్న శ్రీ స్వాత్మానందేంద్ర ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు, అర్చకులు స్వామిజీకి ప్రసాదాలు, చిత్రపటాలు సమర్పించి, ఘనంగా సత్కరించారు. పూజల అనంతరం యాదాద్రిలో జరుగుతున్న నూతన ఆలయ నిర్మాణపనులను శ్రీ స్వాత్మానందేంద్ర పరిశీలించారు. ప్రధానాలయం, మంటపం, గర్భగుడి, బాహ్య ప్రాకారాలు, అంతర ప్రాకారాలు, మాడ వీధులు, పసిడితో తీర్చిదిద్దుతున్న 7 రాజగోపురాలు..ఇలా ప్రతి నిర్మాణం గురించి స్వామిజీకి అధికారులు, ప్రధాన స్థపతులు వివరించారు. ఆలయ వాస్తు శిల్పకళను చూసి స్వామిజీ అచ్చెరువొందారు. ఈ సందర్భంగా శ్రీ స్వాత్మానందేంద్ర మాట్లాడుతూ.. ధార్మిక వాది అయిన గౌరవ ముఖ్యమంత్రి శ్రీ కేసీఆర్ సారథ్యంలో ఇంత తక్కువ కాలంలో వేగవంతంగా యాదాద్రి అద్భుత కట్టడంగా రూపుదిద్దుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఆగమశాస్త్రాలకు అనుగుణంగా సుందరమైన వాస్తు, శిల్పకళతో యాదాద్రిని నిర్మిస్తున్న తెలంగాణ ప్రభుత్వంపై స్వామిజీ ప్రశంసలు కురిపించారు.

పూర్వం రాజుల కాలంలో ఇలాంటి దేవాలయాలను నిర్మించేవారని..మళ్లీ ఇప్పుడు సీఎం కేసీఆర్ పాలనలోనే ఇంతటి దేవాలయాన్ని నిర్మించడం చూస్తున్నామని కొనియాడారు. మున్ముందు యాదాద్రి భారతదేశంలోనే అద్భుత దివ్యక్షేత్రంగా విరాజిల్లుతుందని శ్రీ స్వాత్మానందేంద్ర ఆకాంక్షించారు. హిందూ ధర్మ పరిరక్షణకు ఎంతగానో కృషి చేస్తున్న తెలంగాణ ప్రభుత్వాన్ని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నట్లు స్వామిజీ అన్నారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి ఆలయ ప్రధాన అర్చకులు నల్లంథీఘల్ లక్ష్మీనరసింహచార్యులు, ఇతర అర్చకులు, ఆలయ ఈవో గీత, ప్రధాన స్థపతి డాక్టర్ ఆనంద్ వేలు, ఆర్ట్ డైరెక్టర్ ఆనంద్ సాయి, హిందూ ధర్మ ప్రచారయాత్ర తెలంగాణ సమన్వయకర్త, టీటీడీ తెలంగాణ సలహామండలి ఉపాధ్యక్షులు సీహెచ్ కరణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



### బాధితుడు ఇచ్చిన ఫిర్యాదులో పేర్లు పోలీసులు మార్చేశారని ఆరోపణ



నర్సీపట్నం : ఇటీవల కళాసి కాలనీలో జరిగిన గొడవ విషయంలో ఫిర్యా దు ఇచ్చిన ఫిర్యాదు లో పేర్లను ఇన్వెస్టిగేషన్ పేరుతో తారుమారు చేసి కొత్త పేరులను చేర్చడంపై వారు అసహనం వ్యక్తం చేస్తున్నారు. స్వయంగా జిల్లా ఎస్పీకి స్పందన కార్యక్రమం లో ఫిర్యాదు చేసినప్పటికీ, స్థానికంగా రాజకీయ ఒత్తిళ్లతో పేర్లు మార్చేశారని వాదన గట్టిగా వినబడుతుంది. దీనిపై పట్టణ సీఐ మాట్లాడుతూ 1)మానేపల్లి సత్తిబాబు 2)మానేపల్లి శ్రీను 3)సింగంపల్లి నాని లను అరెస్టు చేశామని తెలియజేశారు. ఇన్వెస్టిగేషన్ అధికారి అయిన ఎస్ఐ శ్రీనివాసరావు పూర్తి వివరాలు వెల్లడించడానికి ఆసక్తి కనబరచలేదు.

వివరాలు అడిగినా విలేకరులపై అపహాస్యం చేసే విధంగా మాట్లాడటం కొసమెరుపు.

డి ఐ జి కె రంగారావు ప్రజల్లో పోలీసులకు మంచి పేరు వచ్చే విధంగా ప్రవర్తించాలని చెప్పిన అరగంటలోనే ఎస్ఐ శ్రీనివాసరావు ఇలా మాట్లాడటం హాస్యాస్పదంగా ఉంది. వివరాలు వెల్లడించిన కేజీహెచ్ లో చికిత్స పొందుతున్న బాధితుడు

### రవాణా శాఖ ఉప కమిషనర్‌కు ఆటో డ్రైవర్ల సంఘం సభ్యుల సన్మానం



కంచరపాలెం : ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన వాహనమిత్ర పథకము ద్వార రాష్ట్రంలో విశాఖ జిల్లాకు మొదటి స్థానం వచ్చినందుకు రవాణా శాఖ కృషి ని అభినందిస్తూ ఐ .ఎన్ .టి.యు .సి యుని యన్ సభ్యులు శుక్రవారం ఉదయం రవాణా శాఖ ఉప కమిషనర్ రాజరత్నం కి శాలువాతో సత్కరించారు . ఈ మేరకు ఆర్ .అండ్.బి కూడలి వద్ద నున్న రవాణా శాఖ కార్యలయంలో రవాణా శాఖ ఉప కమిషనర్ రాజరత్నం ని కలసిన ఐ .ఎన్.టి.యు .సి యునియన్ సభ్యులు పుష్ప గుచ్చాలు అందజేషి అభినందనలు తెలియజేశారు. ఈసందర్భంగా రవాణా శాఖ ఉప కమిషనర్ రాజరత్నం మాట్లడుతూ రాష్ట్రంలోనే వాహనమిత పథకంలో విశాఖ కు మొదటి స్థానం వచ్చినందుకు హర్షం వ్యక్తం చేసారు. ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అదేవిదంగా ఆటో డ్రైవర్లు ప్రయాణికులతో సత్ప్రవర్తనతో మసులుకోవాలని , తమ వాహన రికార్డులు శక్రమంగా ఉంచుకోవాలని సూచించారు. ఈమేరకు ఆటో డ్రైవర్ల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఐ .ఎన్ .టి.యు .సి యునియన్ రాష్ట్ర కార్యదర్శి మెరపు రెడ్డి కొండబాబు , కార్యదర్శి జి.కోటేశ్వరావు , గంగరాజు , కృష్ణ మూర్తి, రమణ తదితరులు పాల్గున్నారు.

### భారత్‌తో సిరీస్‌కు విండీస్ జట్టు ప్రకటన.. కెప్టెన్‌గా పొలార్డ్

న్యూఢిల్లీ: భారత్‌తో వచ్చే నెల 6 ప్రారంభం కానున్న వన్డే, టీ20 సిరీస్‌కు విండీస్ తమ జట్టును ప్రకటించింది. కీరన్ పొలార్డ్ వన్డే, టీ20 జట్టుకు సారథ్యం వహించనున్నాడు. టీ20 జట్టుకు నికోలస్ పూరన్, వన్డే జట్టుకు షాయ్ హోప్ వైస్ కెప్టెన్లుగా వ్యవహరించనున్నారు. హైదరాబాద్‌లో డిసెంబరు 6న తొలి టీ20 మ్యాచ్ జరగనుండగా, 8న తిరువనంతపురంలో రెండో టీ20, 11న ముంబైలో చివరిదైన మూడో టీ20 జరగనుంది. ఆ తర్వాత చెన్నైలో 15న తొలి వన్డే, 18న వైజాగ్‌లో రెండో వన్డే, 22న కటక్‌లో మూడో వన్డే జరగనుంది.వన్డే జట్టు: కీరన్ పొలార్డ్ (కెప్టెన్), ఎవిన్ లూయిస్, సునీల్ ఆంబ్రిస్, షిమ్రన్ హెట్‌మెయిర్, నికొలస్ పూరన్, బ్రాండన్ కింగ్, కీమోపాల్, షాయ్ హోప్, రోస్టన్ చేజ్, జాసన్ హోల్డర్, హెడెన్ వాల్ష్ జూనియర్, రొమారియో షెపర్డ్, అల్జారీ జోసెఫ్, కారీ పియర్రీ, షెల్డన్ కాట్రెల్. టీ20 జట్టు: కీరన్ పొలార్డ్ (కెప్టెన్), ఎవిన్ లూయిస్, లెండిల్ సిమన్స్, ఫాబియన్ అలెన్, షిమ్రన్ హెట్‌మెయిర్, నికోలస్ పూరన్, జాసన్ హోల్డర్, బ్రాండన్ కింగ్, కెస్రిక్ విలియమ్స్, రూథర్ ఫర్డ్, కీమోపాల్, షెల్డన్ కాట్రెల్, హెడెన్ వాల్ష్ జూనియర్, దినేశ్ రామ్‌దిన్, కారీ పియర్రీ.



## సంకీర్తన

# త్రినేత్రున పరమేశ్వరుని మానస పుత్రిక శ్రీ మాతా మానసదేవి

త్రినేత్రుడైన పరమేశ్వరుని మానస పుత్రిక శ్రీ మాతా మానసదేవి. ఆమెను మనసారా పూజిస్తే భయంకరమైన కాల సర్పదోషాలు కూడా తొలగిపోతాయి. ఉత్తరాఖండ్‌లోని హరిద్వార్‌లోని బిల్వపర్వతంపై వెలసిన ఆమె యుగయుగాలుగా భక్తులను తన చల్లనిచూపులతో సంరక్షిస్తున్నారు. ఆమె దయ వుంటే చాలు ఏమైనా సాధించవచ్చని కోట్లాదిమంది భక్తుల నమ్మకం. సర్పాలకు మానవులు తెలిసిగానీ తెలియకగానీ చేసిన పాపాలను అమ్మను స్మరిస్తేనే పొగొడుతుంది. అందుకనే కాలసర్ప దోష నివారణకు ఆ మాతను ప్రార్థిం చాలి. అమ్మవారిని నిత్యం కొలిస్తే సకల సంపదలకు ఎటు వంటి లోటు వుండదని పురాణ గ్రంథాలు పేర్కొంటున్నాయి.

**సర్పరక్షకురాలు**

మాతా మానసదేవి అన్న వాసుకి. ఆమెను జరత్కారువు అనే మహర్షికిచ్చి వివాహం చేస్తారు. ఆమెకు మరోపేరు కూడా జరత్కారువు కావడం గమనార్హం. ఈ దంపతులకు అస్తీకుడు అనే పుత్రుడు జన్మిస్తాడు. ఒక రోజున జనమజేయ రాజు సర్పయాగం ప్రారంభిస్తాడు. తన తండ్రె%న పరీక్షిత్తు మహారాజును తక్షకుడు అనే నాగు చంపడంతో ఆయన ఆగ్రహం చెంది ఈ యాగం నిర్వహిస్తాడు. రుత్వికుల మంత్ర పఠనంతో భూమండలం మీద వున్న వేలాది నాగులు వచ్చి యాగంలో పడిపోవడం ప్రారంభించాయి.

నాగులలో శ్రేష్టుడైన వాసుకి భీతిల్లితుండటంతో సోదరి మానసదేవి తన కుమారుడైన అస్తీకుడిని యజ్ఞం నిలిపివేసేందుకు పంపుతుంది. అస్తీకుని తల్లి నాగ స్త్రీ, తండ్రి బ్రాహ్మణ మహర్షి. ఒకే పేరుతో వున్న దంపతుల పిల్లలే యాగాన్ని నిలిపివేసేందుకు అర్హులు అని తెలియడంతో అస్తీకుడు ఆ కార్యాన్ని నెరవేర్చగలడని తల్లి భావించింది. యాగ ప్రదేశానికి వెళ్లిన అస్తీకునికి జనమజేయుడు సాదరంగా స్వాగతం పలుకుతాడు. ఏం కావాలో కోరుకోమన్న రాజును ఆయన తక్షణమే యాగాన్ని నిలిపివేయమని విన్నవిస్తాడు.

దీంతో మాటకు కట్టుబడిన జనమజేయుడు వెంటనే యాగాన్ని నిలిపివేయడంతో సర్పసంహారం నిలిచిపోయింది. దీంతో నాగజాతి అస్తీకునికి కృతజ్ఞతలు తెలిపింది.

అందరూ ఆయన తల్లి మానసదేవి సమక్షానికి చేరుకొని నాగులను కాపాడినందుకు భక్తితో ప్రణమిల్లారు. సర్పజాతిని సంరక్షించిన మాతా మానసాదేవి అంటే నాగులకు విశిష్టమైన గౌరవం. అందుకే ఆమెను పూజిస్తే అన్ని సర్పదోషాలు తొలగి పోతాయి. సంతానలేమికి కూడా కాలసర్పదోషం కారణమని చెబుతారు. అందుకనే ఆ మాతను పూజిస్తే సంతానఫలం కలుగుతుంది.

**బిల్వ పర్వతంపై ఆలయం**

హరిద్వార్‌లోని బిల్వపర్వతంపై అమ్మవారి ఆలయం వుంది. ఆలయాన్ని సిద్ధపీఠంగా వ్యవహరిస్తారు. సమీపంలోనే మాయాదేవి ఆలయం, చండీదేవి ఆలయాలు వున్నాయి. మూడు ఆలయాలు శక్తిపీఠాలు కావడం విశేషం. పర్వతంపై వున్న అమ్మవారి సన్నిధికి చేరుకోవాలంటే మెట్ల మార్గం లేదా రోప్‌వే వుంది. రోప్‌వేలో వెళ్లే సమయంలో గంగానది పరివాహక సుందర దృశ్యం మనకు అలౌకిక దివ్యానుభూతిని మిగుల్చుతుంది.

సన్నిధానంలో మాత మానసదేవిని సందర్శించుకున్న అనంతరం ఆలయ ప్రాంగణంలో వున్న వృక్షానికి దారాలు కట్టి తమ కోరిక నెరవేర్చాలని వేడుకోవాలి.

అమ్మవారి అభీష్టంతో కోరికలు నెరవేరిన అనంతరం తిరిగి ఆలయాన్ని దర్శించుకోవాలి.




**CHANGE OF NAME**

I, KARRI SURYA VENKATA ANNAPURNA (Old Name) W/o. KARRI HANUMANTHA RAO Residing at D.No.5-32, MANGALAPALEM, DUVVADA, VIZAG, changing my name from KARRI SURYA VENKATA ANNAPURNA (Old Name) to KARRI SUNEETHA (New Name) W/o.KARRI HANUMANTHA RAO henceforth I am being called as KARRI SUNEETHA (New Name) for all purposes.

**CHANGE OF NAME**

I, THEELLA REVATHI (Old name) W/o. THEELLA SATYANARAYANA (Late), R/O. Plot No-45, Revenue colony, KL Puram, Vizianagaram-535003. changing my name from THEELLA REVATHI (Old name) to TEELLA REVATHI (NEW NAME), henceforth I am being called as TEELLA REVATHI (NEW NAME) For all purposes.

**IN THE HONOURABLE COURT OF THE VIIth ADDL.SENIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM**
**O.S.781/2018**

Between:
M/s. Lakshmi Finance, Rep.by its Power of Attorney Holder. P.N.D.H.Ranga Raju ... Plaintiff
And:
Raavi Gowri Amaranath Chowdary & another ... Defendants

**NOTICE**

To,
D-1 : Raavi Gowri Amaranath Chowdary, S/o Late Ravindra Prasad, D.No.50-102-9/2/9, Flat No.9, Pavan Palace, N.E.Layout, Seethammadhara, Visakhapatnam.
D-2 : Ganti Mahapatruni Venkata Chainulu, S/o.Suryanarayana, Flat No.D-3, Sea Shells Meridian, Near Circuit House, Siripuram, Visakhapatnam.

Please take notice that the above named plaintiff has instituted the above suit against you. You are hereby summoned to appear in the above court in person or through a pleader duly instructed, and the matter stands posted to **27-12-2019 at 10.30 AM** for your appearance, in default of your appearance on that day the suit will be heard and determined in your absence basing on the material available in the Court.

TULALA VENKATESWARA RAO,
KURUMUJI KOTESWARA RAO,
Advocates
Visakhapatnam.
Cell No : 9985747149


## వైద్యశిబిరానికి స్పందన

చీడికాడ : మండలంలోని సీతయ్యపేట గ్రామంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం, సత్య సాయి భజనమండలి శంకర్ ఫౌండేషన్ అనకాపల్లి సత్యదేవ ఆసుపత్రిల ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి సమీప గ్రామాల నుంచి అనేక మంది హాజరయ్యారు. అన్ని రకాల వ్యాధులకు పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. శంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. 50మందిని గుర్తించి వారికి చికిత్స నిమిత్తం విశాఖపట్నం తరలించారు.

## నేడు గోవాడ షుగర్ ఫ్యాక్టరీ కార్మికుల వనసమారాధన

చోడవరం : మండలంలోని గోవాడ షుగర్ ఫ్యాక్టరీ ఆవరణలోని గణేష్ మందిరం వద్ద ఫ్యాక్టరీ కార్మికుల వనసమారాధన నిర్వహిస్తున్నట్లు షుగర్ ఫ్యాక్టరీ వర్కర్సు గుర్తింపు యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు రాయి సూరిబాబు, శరగడం రాము నాయుడు శుక్రవారం ఒక ప్రకటన తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ తదితరులు హాజరుకానున్నట్లు తెలిపారు.

## ఇల్లు లేని పేదవాడికి ఇల్లు ఇచ్చేందుకు చర్యలు

### నర్సీపట్నం ఆర్డీవో గోవిందరావు



ఇళ్ల స్థలాలను పరిశీలిస్తున్న ఆర్డీవో గోవిందరావు

గొలుగొండ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నవరత్నాలులో భాగంగా ఇల్లు లేని ప్రతి పేదవానికి ఇల్లు ఇచ్చే కార్యక్రమానికి భూసేకరణ పక్కాగా చేపట్టాలని నర్సీపట్నం ఆర్డీవో ఆర్.గోవిందరావు అన్నారు. కేడిపేటలో శుక్రవారం ఆయన ఇళ్ల స్థలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ, జిల్లా కలెక్టర్ ఆదేశాలను అనుసరించి అర్హులైన పేదలందరికీ గృహాలను ఇచ్చే కార్యక్రమానికి, భూసేకరణ పక్కాగా చేపట్టాల్సి ఉంటుందన్నారు. ఎంపిక చేసిన స్థలాలలో అభివృద్ధి చేసే బాధ్యత ఎన్ఆర్ఇజిఎస్(డ్వామా) అధికారులు చేపట్టనున్నారన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వెంకటేశ్వరరావు, వైసిపి నాయకులు సిహెచ్.భాస్కరనాయుడు ఉన్నారు.

## కేసులు పెండింగ్‌లో ఉండవద్దు

### నర్సీపట్నం రూరల్ సిఐ అప్పలనాయుడు

గొలుగొండ : కేసులను పెండింగ్‌లో ఉండవద్దని నర్సీపట్నం రూరల్ సిఐ కె.అప్పలనాయుడు అన్నారు. గొలుగొండ పోలీస్ స్టేషన్‌ను ఆయన సందర్శించారు. ఫిర్యాదులు వచ్చిన వెంటనే పరిష్కరిం చాలని కోరారు.

## తిమ్మాపురంలో దళితుల ఇళ్ల స్థలాల పరిశీలన

ఎస్.రాయవరం: మండలంలోని పంచాయితీ శివారు నారాయణ పట్నం దళితుల ఇళ్ల స్థలాలను వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ పరిశీలించారు. నారాయణపట్నం వచ్చిన ఆయన దళితుల సమస్యపై స్పందించారు. పూర్వం తాత, తండ్రులకు ప్రభుత్వం కేటాయించిన ఇళ్ల స్థలాలను ప్రస్తుత ప్రభుత్వం పేదలకు కేటాయించేందుకు సర్వే చేపట్టిందని గ్రామస్తుడు విశ్వాసు అప్పారావు అన్నారు.

తాతల, తండ్రుల నుండి స్వాధీనం వున్న స్థలాలను తీసుకోవడం అన్యాయమని సత్యనారాయణ అభిప్రాయపడ్డారు. మౌలిక వసతులు లేకపోవడం వలన గ్రామం లోని ఇతర ప్రాంతాలలో నివసిస్తున్నారని, దళితులకు చెందిన భూములు లాక్కునే ప్రయత్నాన్ని విరమించుకోవాలని, లేకపోతే ఆందోళణ చేపడతామని ఆయన అన్నారు.

## 24 గంటలూ వైద్యులు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలి

### కాంద్రకోట, పులిమేరు పిహెచ్‌సిలను సందర్శించిన సిపిఎం బృందం

పెద్దాపురం : 24 గంటలు వైద్యులు పులిమేరు, కాంద్రకోట పి.హెచ్.సిలలో అందుబాటులో ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని సిపిఎం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. సిపిఎం ప్రతినిధి బృందం పులిమేరు, కాంద్రకోట ప్రాధమిక ఆరోగ్య కేంద్రాలను సందర్శించి హాస్పటల్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. పులిమేరు, కాంద్రకోట వైద్యాధికారి రాంబాబు నాయక్ తో మాట్లాడారు. పులిమేరు ఆరోగ్యకేంద్రం ఇప్పటికి 24 గంటలు పని చేసే విధంగా మార్పులు లేవని, దీనితో ఒక పూట ఓపి, మరో పూట సబ్ సెంటర్స్ సందర్శనకు డాక్టర్లు వెళ్లుతున్నారని, 4 గురు స్టాఫ్ నర్సులు పులిమేరులో అవసరం అయితే కేవలం ఒకరు మాత్రమే ఉన్నారని సిపిఎం బృందం తెలిపింది. కనీసం రక్తపరిక్షలు చెయ్యడానికి అవసరమైన ల్యాబ్ టెక్నిషియన్ కూడా లేరని పులిమేరు ప్రాంత ప్రజలు తెలియజేసారు. కాంద్రకోట 24 గంటలు వైద్యసేవలు అందించాల్సిన ఆరోగ్య కేంద్రంలో 1 స్టాఫ్ నర్స్ మాత్రమే ఉన్నారని, మందులు అందించాల్సిన ఫార్మసిస్ట్ కూడా లేకపోవడం విడ్డూరమని అన్నారు.

వెంటనే ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చెయ్యాలని డిమాండ్ చేసారు. కాంద్రకోట 11 సబ్ సెంటర్స్, పులిమేరు పిహెచ్.సి 10 సబ్ సెంటర్ల పరిదిలో ఉంటున్నా డాక్టర్లను పూర్తి స్థాయిలో నియమించకపోవడం ప్రజల ఆరోగ్యం పట్ల ప్రభుత్వాలకు ఎంత ప్రేమ ఉందో అర్ధమౌతుందని అన్నారు. ప్రజల ఆరోగ్యాలను దృష్టిలో పెట్టుకొని 24 గంటలు వైద్యులను అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేసారు. సిపిఎం మండల కార్యదర్శి నీలపాల సూరిబాబు, రూరల్ శాఖ కార్యదర్శి కేదారి నాగు, ఎమ్.నాగు, మంతెన సత్తిబాబు, డి.క్రాంతి కుమార్ హాస్పటల్ ను సందర్శించిన వారిలో ఉన్నారు.

## 6 కేసులలో ఆరుగురు ముద్దాయిలు





### 75 లీటర్ల నాటు సారాయి స్వాధీనం

పెద్దాపురం: పెద్దాపురం ప్రొహిబిషన్ & ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో నాటు సారాయి మరియు అక్రమ మద్యం అరికట్టుటకై అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ & ఎక్సైజ్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) కాకినాడ వారి ఆదేశముల మేరకు యూనిట్ రైడ్స్ లో భాగంగా పెద్దాపురం&కాకినాడ (సౌత్) ప్రొహిబిషన్ & ఎక్సైజ్ స్టేషన్ల సిబ్బంది, మరియు కాకినాడ ఎన్ ఫోర్స్ మెంట్ . కాకినాడ వారి వారి సిబ్బందు లతో కలసి పెద్దాపురం, జగ్గంపేట, గండేపల్లి & రంగం పేట మండలములలో సంయుక్త దాడుల నిర్వహించడమైనది. ఈదాడుల్లో జగ్గంపేట మండలం మల్లిసాల గ్రామంలో దిమ్మల పోసమ్మ అను స్త్రీని 20 లీటర్ల సారాయితో, పెద్దాపురం మండలం జె.తిమ్మాపురం గ్రామంలో పాలిక సీతమ్మని 5 లీటర్ల సారాయితో, గండే పల్లి మండలం మురారి గ్రామం లో వి.వెంకటలక్ష్మి అను స్త్రీ ని 10 లీటర్ల సారాయితో పట్టుకుని అరెస్ట్ చేయడమైనది. మరియు రంగంపేట మండలం జి.దొంతమూరు గ్రామంలో కొండ్రుతలు పులయ్య అను వ్యక్తిని 20 లీటర్ల సారాయితో సంద్రేడు రాయవరం గ్రామంలో డి. వెంకట రమ ణను 10 లీటర్ల సారాయితో వడిశ లేరు గ్రామంలో కొండేటి నల్లమ్మ అను స్త్రీ ని 10 లీటర్ల సారాయి తో పట్టుకుని అరెస్ట్ చేయడమైనది.

అరెస్టయిన 6 గురు ముద్దాయిలను రిమాండ్‌కి పంపించడమైనది. ఈ దాడుల్లో పెద్దా పురం స్టేషన్ ఎంఆర్‌కె.దాస్, శివ రామ రాజు. పిఇఎస్‌ఐలు, జె.విజయకుమార్, ఎస్.ఎం.సుభాని, ఎండి.వలీ, ఎస్ఐ జి.శ్రీనివాసరావు తదితర ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా సెయింట్ ఆన్స్ ఇంటర్‌స్కూల్ స్పోర్ట్స్‌మీట్




భీమునిపట్నం : ఇంటర్ స్కూల్ స్పోర్ట్స్ మీట్ 2019 స్థానిక సెయింట్ ఆన్స్ హైస్కూల్ గ్రౌండ్‌లో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విశాఖ హిందుస్థాన్ పెట్రోలియం కార్పోరేట్ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వి.రతన్ రాజు పాల్గొన్నారు. ముందుగా గ్రౌండ్ లో వివిధ స్కూల్ విద్యార్ధులు చేసిన మార్చ్ ఫాస్ట్ తిలకించి గౌరవవందనం స్వీకరించి పోటీలను ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ విద్యా ర్ధులు చదువుతో పాటు ఆటలు కూడా ఆడాలని తెలిపారు. సెయింట్ ఆన్స్ సొసైటీ లో ఉన్న సుమారు 14 పాటశాల నుండి విద్యార్ధిని, విద్యార్థులు సుమారు ఎనిమిది వందల మంది పాల్గొన్నారు. ఈ పోటీలు మూడు రోజులు జరుగుతాయని నిర్వాహుకులు తెలిపారు.మొదటి రోజు వాలీబాల్,త్రోబాల్, కోకో, చెస్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిస్టర్ ప్రదీప, సిస్టర్ అన్ మేరీ, సిస్టర్ దీపా,సిస్టర్ మరియా గ్రేస్, సెయింట్ ఆన్స్ స్కూల్ పి.ఇ. టి. నల్లా శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## 25వ వార్డులో పర్యటించిన మున్సిపల్ కమిషనర్



నర్సీపట్నం : నర్సీపట్నం మున్సిపాలిటీలోని 25వ వార్డు గచ్చపువీధిలో శుక్రవారం నర్సీపట్నం మున్సిపల్ కమిషనర్ కృష్ణవేణి విస్తృతంగా పర్యటించారు. వార్డులోని సమస్యలను అక్కడి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వీధి కొళాయిలు, డ్రైనేజీలను పరిశీలించి పారిశుద్యం మెరుగు పర్చాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మున్సిపాలిటీ లోని అన్ని వార్డుల్లో అవసరాలను తీరుస్తా మన్నారు.

ఏమైనా సమస్యలుంటే తనకు తెలియజేయాలని సూచించారు.

ఈ కార్య క్రమంలో స్థానిక వైసిపి నాయకులు లోవవరపు శ్రీనివాస రావు, వాలంటీర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## సర్వర్ పనిచేయక విత్తనాల సరఫరాలో అంతరాయం

గొలుగొండ : సర్వర్ పని చేయక విత్తనాల సరఫరాలో అంతరాయం ఏర్పడుతుంది. గొలుగొండల మండల వ్యవసాయ శాఖ కార్యాలయంలో గత కొన్ని రోజులుగా విత్తనాల కోసం రైతులు పడిగాపులు పడుతున్నారు. చిన్న సన్న కారు రైతు లకు రబీ పంటలైన వరి, మినుము, పెసర, మొదలైన విత్తనాలు సరఫరాకు సర్వర్ అంతరాయంతో సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి సర్వర్‌లో సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నారు.

## వనదుర్గ ఆలయంలో ఘనంగా చండీ హెూమం



అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్య క్షేత్రము అన్నవరం రత్నగిరి కొండపై కొలువైయున్న వనదుర్గమ్మ అమ్మవారి ఆలయంలో శుక్రవారం చండీ హెూమము ఘనంగా నిర్వహించారు. ఉదయం 9 గం.లకు పండితులు విఘ్నేశ్వర పూజ, పుణ్యాహ వచనం, అమ్మవారికి మూల, మంత్ర జప ములు, సప్తపతి పారాయణములు నిర్వహిం చారు. 11 గంటలకు పూర్ణహుతి గావించారు. పూజా కార్యక్రమాలను ఆలయ ప్రధాన అర్చకులు ఇంద్రగంటి.నరసింహమూర్తి ఆధ్వర్యంలో దేవులపల్లి. ప్రసాద్ మరియు వేద పండితులు, అర్చకులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈవో వి.త్రినాధరావు, ఏసి రమేష్ బాబు, దేవస్థానం మాజీ పాలకమండలి సభ్యులు కొత్త కొండబాబు, ఆలయ సిబ్బంది, భక్తులు, గ్రామస్థులు పాల్గొన్నారు. వేద పండితుల వేద ఆశీర్వాదములు అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదములు అందజేశారు.

## ఆటోమిషన్ ఎనీవేర్ అనే అంశం పై విద్యార్ధులకు ఐదు రోజులు శిక్షణ

భీమునిపట్నం : తగరపువలస అవంతీ ఇంజనీరింగ్ కళాశాలలో ఆటో మిషన్ ఎనీవేర్ అనే అంశం పై ఐదు రోజులు నిర్వహించారు. ఈ వ ర్క్ షాపులో రెండవ ,మూడవ సంవత్సరం ఇంజనీరింగ్ విద్యార్ధులు రోబిటిక్స్అనే అంశం పై పేస్ అకాడమీ వారిచే శిక్షణ పొందారు. ఇటువంటి శిక్షణా తరగతులు వలన విద్యార్ధులకు ఎంతో మేలు జరగుతాదని నైపుణ్యత మెరుగు పడుతుందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.ఎన్.వి.గణేష్ తెలిపారు. ఈ కార్యక్రమం లో కళాశాల జనరల్ సెక్రెటరీ డాక్టర్ ఎం ప్రియాంక, మేనేజింగ్ డైరెక్టర్ వి. శ్రవణ్ కుమార్, ప్లేస్ మెంట్ ఆఫీసర్ రంజిత్ కుమార్, డైరెక్టర్లు డాక్టర్ చంద్రశేఖర్, ఎన్.రాఘవరావు ఎ.ఓ వై శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు చీపురుపల్లి పిహెచ్‌సిలో ఉచిత వైద్య శిబిరం

### విజయభాను ప్రతినిధితో వైద్యాధికారి వెంకటరమణ



పరవాడ: పరవాడ మండలము వాడచీపురుపల్లి గ్రామంలో గల ప్రాధమిక అరోగ్యకేంద్రంలో నేడు ఉచితవైద్య శిభరాన్ని నిర్వ హిస్తామని వాడచీపురుపల్లి వైద్యాదికారి డాక్టర్ వెంకటరమణ తెలిపారు. శుక్రవారము అయన విజయభాను ప్రతినిధితో మాట్లాడుతూ ఎన్టీపిసి సియస్అర్ బాధ్యతలో భాగంగా నేడు వాడచీపురుపల్లిలో గల ప్రాథమిక అరోగ్యకేంద్రంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తామని తెలిపారు. ఈ వైద్యశిభరములో ప్రసూతి,చిన్న పిల్లలకు సంబంధించిన, చర్మవ్యాధులుకు సంబందించిన వైద్యనిపుణులు పోల్గోనీ ఉచితవైద్యశిభరాన్ని నిర్వహిస్తారనీ తెలిపారు.ఈఅవకాశాన్ని పరిసర ప్రాంతాల ప్రజలు అందరూ సద్వినియోగం చేసుకోవాలనీ డాక్టర్ వెంకటరమణ కోరారు.

## నదీ గర్భంలో ఆలయ నిర్మాణం నిలిపివేయాలని వినతి

నాతవరం : మండలంలోని గుమ్మడిగొండ వద్ద తాండవ నది గర్భంలో నిబంధనలకు వ్యతిరేకంగా ఆలయాన్ని నిర్మిస్తున్నారని, వెంటనే నిలుపుదల చేయాలంటూ మాజీ సర్పంచ్ సుర్ల వెంకటరమణతో పాటు పలువురు గ్రామస్థులు ఆర్డీవో గోవిందరావుకు విన్నవించారు. ఇక్కడ గుడి నిర్మించాలని ఒక వర్గం, వద్దని మరో వర్గం తగువులు పడుతున్నారని, ఇటువంటి సమయంలో వీటికి ఆస్కారం లేకుండా నిర్మాణ పనులను నిలిపివేయాలని వారు పేర్కొన్నారు. ఇక్కడ గుడి నిర్మాణం జరిగితే వర్షాకాలంలో ప్రజలకు ప్రమాదమని, నది ప్రవాహం వద్ద ఎటువంటి కట్టడాలు వద్దని ప్రభుత్వం హెచ్చరిస్తుందని తెలిపారు.

## ఏపీఎన్జీవో ఉద్యోగులు ఆందోళన



ధర్నా నిర్వహిస్తున్న ఎపిఎన్‌జిఒఎస్

కోటవురట్ల : సీఆర్పీ అమలు వంటి అంశాలపై ఏపిఎన్‌జిఒఎస్ తాలుకా అధ్యక్షులు రమణబాబు ఆధ్వర్యంలో శుక్రవారం కోటవురట్ల తహశీల్దార్ కార్యాలయం వద్ద కోటవురట్ల, మాకవరపాలెం ఉద్యోగులు దర్నా చేశారు.

అనంతరం తహశీల్దార్ రామా రావుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో...ఏపిటిఎఫ్ అధ్యక్షులు ఎం.కృష్ణ, కార్యదర్శి బి.గోపి, సన్యాసిరావు, జె.ప్రసాదరావు పాల్గొన్నారు.

## భగవద్గీత శ్లోకాలు పోటీ

కోటవురట్ల : గీతా జయంతి ఉత్సవంలో ప్రతీ విద్యార్ధి పాలుపంచుకోవాలని సమరసత సేవా ఫౌండేషన్ మండల ధర్మ ప్రచాకర్ నక్కా సత్యనారాయణ కోరారు.

మండలంలోని అన్ని ఉన్నత పాఠశాలలు, కేజిబివిలో ఎస్-ఎస్ఎఫ్ బృందం పర్యటిం చింది. ఉపాధ్యాయులు, విద్యార్ధులతో సమావేశం నిర్వహించి గీతా జయంతి గురించి వివరించారు. ధర్మ ప్రచారక్ మాట్లాడుతూ డిసెంబరు 7న గీతా జయంతిని పురస్కరించుకొని విద్యార్ధులకు భగవద్గీతలోని శ్లోకాలపై పోటీ నిర్వహించనున్నట్లు తెలిపారు.

విజేతలకు బహుమతులతో పాటు ప్రశంసాపత్రాన్ని ఇస్తామని తెలిపారు.

## దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించాలంటూ ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల ధర్నా



చోడవరంలో ధర్నా చేపడుతున్న ఏపీ ఉద్యోగ సంఘాల జేఏసి నాయకులు

చోడవరం : దీర్ఘకాలికంగా ఉన్న పలు సమస్యలను ప్రభుత్వం తక్షణం పరిష్కరించాలని కోరుతూ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల సంఘాల ఐక్య కార్యాచరణ సమితి ఆధ్వర్యంలో శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఏ.పి.జె.ఏ.సి రాష్ట్ర సంఘం పిలుపు మేరకు స్థానిక తహసీల్దారు కార్యాలయం గేటు వద్ద తమ సమస్యలు పరిష్కరించాలంటూ వివిధ నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. ముఖ్యంగా 11వ పి.ఆర్.సి 17,18 నుండి అమలు చేయాలని, 3వ విడత డి.ఏ మంజూరు, సి.పి.ఎస్. రద్దు, కాంట్రాక్టు ఉద్యోగులు క్రమబద్దీ కరణ, పాఠశాలల్లో తెలుగు మాధ్యమం కొనసాగిం చాలని, అలాగే రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు హెల్త్ కార్డులు ద్వారా వైద్యం అందేలా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో ఏ.పిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు తమరాన త్రినాధ్, ఎన్‌జివో అసోసియేషన్ చోడవరం తాలూకా అధ్యక్షులు కె.సత్యనారాయణ, కార్యదర్శి వి.శ్రీనివాస్, ఉపాధ్యక్షులు పి.మల్లిబాబు, ఎం.శ్రీనివాస్,బి.నిర్మల, కె.పార్వతి, కె.కృష్ణ, చోడవరం ఏపిటిఎఫ్ గౌరవ అధ్యక్షులు వంటాకు గోవిందరావు, అధ్యక్షులు గొల్లు శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి ఎం.మహాలక్ష్మి నాయుడు, కె.శ్రీనివాస్, ఎల్ శ్రీనివాసు, జి.వి.కె.విశ్వ నాధం, పి.వి.ఆర్.ఎం.రాజు, చిరంజీవి, ఎం.వి.ఎన్ కుమారి, సత్యవతి, గంగాభవానీ, దుర్గా ప్రసాద్, అయ్యన్న, దేముడుబాబు, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో సచివాలయ ఏర్పాటుపై అభ్యంతరం



నర్సీపట్నం : నర్సీపట్నం మండల పరిషత్ ప్రాధమిక పాఠశాల(తురకబడి)లో సచివాలయం ఏర్పాటు చేయడాన్ని వ్యతిరేకిస్తూ స్కూల్ కమిటీ చైర్మన్ బట్ట నాగరాజు, వైస్ చైర్మన్ కె.దేవిలు శుక్రవారం నర్సీపట్నం మున్సిపల్ కమిషనర్ కృష్ణవేణిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా స్కూల్ కమిటీ చైర్మన్ నాగరాజు మాట్లాడుతూ ఈ పాఠశాలలో 169 మంది విద్యార్థులు ఉన్నారన్నారు. ప్రస్తుతం ఐదుగురు టీచర్లు పని చేస్తున్నారని చెప్పారు. ప్రస్తుతం ఐదు గదుల్లో తరగతులు నిర్వహించడం జరుగుతుందని, ఒక గదిలో డిజిటల్ క్లాసు నిర్వహస్తున్నారన్నారు. మరొక రూములో ఆఫీసు రూమ్, స్టోర్ రూమ్‌గా ఉపయోగి స్తున్నారని తెలిపారు. అయితే ఇక్కడ ఒక గదిలో గ్రామ సచివాలయం ఏర్పాటుకు అధికారులు నిర్ణయించారని, కానీ పాఠశాలలో ఏ గది ఖాళీగా లేదన్నారు. కావున గది ఇవ్వలేవని చెప్పారు. ఇక్కడ సచివాలయం ఏర్పాటు చేస్తే విద్యార్థుల ఏకాగ్రత చదువు మీద కాక వచ్చిపోయే వారి మీద ఉంటుందన్నారు. సచివాలయ ఏర్పాటు చేయడాన్ని వ్యతిరేకిస్తూ స్కూల్ కమిటీ తీర్మానించిందన్నారు. కావున ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని కమిషనర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు సిహెచ్.అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## అవంతీ కళాశాల అధ్యాపకునికి రాష్ట్రస్థాయి గుర్తింపు

భీమునిపట్నం : తగరపువలస అవంతీ ఇంజినీరింగ్ కళాశాల గణిత శాస్త్ర సహాయక ఆచార్యుడు డాక్టర్ బి.నాగేశ్వరావు గణిత శాస్త్ర పరిశోధనలో చేసిన కృషిని గుర్తించి ఆంధ్రప్రదేశ్ అకాడమీ అఫ్ సైన్స్ వారిచే అసోసియేషన్ ఫెలో అవార్డు ను గురువారం శ్రీకాకుళం జిల్లాలో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విశ్వ విద్యాలయంలో జరిపిన ఎపి ఎస్ సి 2019 జాతీయ సదస్సులో ఎపి ఎస్ సి ప్రేసిడెంట్ ప్రొఫెసెర్ డాక్టర్ డి.రఘునాదరావు, సెక్రెటరీ డాక్టర్ ఎం.వి. భసవేశ్వరరావులు అందజేశారు. డాక్టర్ బి.నాగేశ్వరావుని కళాశాల జనరల్ సెక్రెటరీ డాక్టర్ ఎం ప్రియాంక, మేనేజింగ్ డైరెక్టర్ వి. శ్రవణ్ కుమార్, ప్లేస్ మెంట్ ఆఫిసర్ రంజిత్ కుమార్, డైరెక్టర్లు డాక్టర్ చంద్రశేఖర్, రాఘవ రావు ఎ.ఓ వై.శ్రవణ్‌కుమార్‌లు అభినందించారు.


## వచ్చే నెల 2న అంతకాపల్లిలో
# శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరస్వామి షష్ఠి మహోత్సవం



సబ్బవరం : మండలంలోని అంతకాపల్లి గ్రామం చివర లగుడు వారి ఇల్లుల దగ్గర ఉన్న గ్రామ పంచాయితీ ప్రజల ఆరాధ్య దైవమైన భక్తుల కోరిన కోర్కెలు తీర్చే కల్పవెల్లిగా విరాజిల్లుతున్న శ్రీ స్వయభూ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి షష్ఠి మహోత్సవం డిశంబర్ 2వ తేది సోమవారం వైభవంగా నిర్వహించునట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు శుక్రవార విలేకర్లకు ఒక ప్రటకనలో తెలిపారు. 2వ తేదీ సోమవారం వికారి నామ సంవత్సర మార్గశిర మాస శుద్ధ షష్ఠి పురస్కరించుకుని ఉదయం 6 గంటల నుండి ధనిష్ట నక్షత్ర యుక్త శుభ ముహూర్తాన ఉత్సవ మూర్తిని తీసుకుని వచ్చుట, ప్రత్యేక పూజలు, మండప పూజలు, సహస్ర భస్మార్చన, నీరాజనాధి మంత్ర పుష్పములు వేద ఆశీర్వచనం గ్రామ పురోహితుడు రవితేజ శర్మ పంతులు ఆధ్వర్యంలో నిర్వహించబడునని తెలిపారు. ఈ పూజల్లో పాల్గొన దలచిన దంపతులు ఒక్కరికి 216 రూపాయలు చెల్లించి పేరు నమోదు చేసుకోవాలని కోరారు. పూజ సామాగ్రి అన్ని కమిటీ వారు సమకూర్చెదరని తెలిపారు. అనంతరం మధ్యాహ్నం 12 గంటలకు అన్న సమారాధన జరుగును. సాయంత్రం 6 గంటలకు దీపాలంకరణ సేవ నిర్వహించబడునని తెలిపారు. కావున ప్రజలు, భక్తులు అత్యధిక సంఖ్యలో ఈ పూజా కార్యక్రమంలో పాల్గొనాలని ఆలయ కమిటీ నిర్వాహకులు కోరారు. షష్ఠి పూజలు చేయడం వలన అవివాహితులకు వివాహ బలం చేకూరుతుందని, కుజ దోషం ఉన్న వారికి నివారణ చక్కని తరుణోప మార్గం, కాలసర్పదోష నివారణ కల్గునని తెలిపారు.

ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేసామని తెలిపారు. సంప్రదించ వలసిన ఫోన్ నెంబర్లు : 9010382322,9963154983

# వైసీపీతోనే రాష్ట్ర అభివృద్ధి
### దేశపాత్రునిపాలెం రచ్చబండలో ఎమ్మెల్యే అధీప్‌రాజ్



పరవాడ : జివియంసి 55వవార్డు పరిధి దేశపాత్రుని పాలెం రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే అన్నంరెడ్డి అధీప్‌రాజ్ హాజరైనారు. అనంతరము ఆయన మాట్లడుతూ రాష్ట్రఅభివృద్ధి వైసీపీతోనే సాధ్యపడుతుందని అన్నారు. లబ్ధిదారులూ అందరికీ కుల, మత, వర్గ, లింగ విచక్షణ లేకుండా సంక్షేమ పథకాలు ప్రజలూ అంధరికీ అందు తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సిఇసీ సభ్యులు పైల శ్రీనువాసురావు, వార్డు అధ్యక్షులు బట్టు సన్యాశి రావు, యూత్ ప్రెసిడెంట్ శివకుమార్, మద్ది శ్రీను, యూత్ వైస్ ప్రెసిడెంట్ పిట్టవెంకట్ రెడ్డి, డివి. రమణ, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## కేథరిన్ స్కూల్‌కు బ్రిటిష్ కౌన్సిల్ ఇంటర్నేషనల్ స్కూల్ అవార్డ్



భీమునిపట్నం: భీమిలి మండలం మూలకుద్దు పంచాయతీ, విద్యా మార్గ్ లో గల కేథరిన్ స్కూల్ గత 37 సంవత్సరాలుగా సాధారణ ఫీజులతో అత్యుత్తమ విద్యా అందిస్తున్నది. రాష్ట్ర ప్రభుత్వం గుర్తింపు పొందిన కేథరిన్ గత 4 సంవత్సరాలుగా అభివృద్ధి చెందుతూ కార్పొరేట్ ఇంటర్నేషనల్ స్కూల్స్ లక్షలాది ఫిజులు వసూలుచేస్తున్న నేపద్యంలో సాధారణ ఫీజులతో వాటికి ధీటుగా సదు పాయాలు కల్పించటమే కాకా, అంత ర్జాతీయ విద్యా ప్రమాణాలతో బోధన విధానాలు, అంతర్జాతీయ విస్టింగ్ ఫ్యాకల్టీలతో నూతన వరవడిని సృష్టిం చారు. అంతర్జాతీయంగా విద్యా విధానా లకు మారు పేరైన బ్రిటిష్ కౌన్సిల్ అనేక దేశాలలో వారి విద్యా విధానాల పద్దతులు పాటించే వారికి ఇంటర్నేషనల్ స్కూల్ అవార్డ్ ద్వారా వారికి గుర్తింపు ఇవ్వడం జరుగుతుంది.

ఈ ప్రక్రియలో భాగంగా కేథరిన్ గత రెండు సంవత్సరాలుగా బ్రిటిష్ కౌన్సిల్ వారు పర్యవేక్షణలో అనేక అంశాలను అవలం భించడం జరిగింది.

వాటిలో ప్రప్రథమంగా విద్యా సంవత్సరంలో చేసిన ఆక్టివిటీస్, పాఠ్య బోధ నలో అంతర్జాతీయ ప్రమాణాలు, ఇతర దేశాల పాఠశాలలతో అనుబంధ కలిగి వారి విద్యార్థులకు కేథరిన్ అధ్యాపకుల బోధనా, కేథరిన్ విద్యార్థులకు ఇతర దేశ పాఠశాల అధ్యాపకుల బోధనా, కేథరిన్ లో పాటిస్తున్న అనేక విధి విధానాలు, పిల్లల్లో సామాజిక బాధ్యత మరియు వ్యక్తిగత ఎదుగుదల తదితర అంశాలపై బ్రిటీష్ కౌన్సిల్ వారు సూక్ష్మంగా పరిశీలిం చిన అనంతరం గుర్తింపు దక్కించుకుందని సంస్థ అధినేత అలివర్ రాయి తెలియజేశారు. శుక్రవారం చెన్నై హోటల్ తాజ్ కోరామాండేల్ లో జరిగిన కార్యక్రమం లో కేథరిన్ విద్యా సంస్థ అధినేత అలివర్ రాయ్ మరియు డైరెక్టర్ డా.సుష్మా రాయి బ్రిటిష్ కౌన్సిల్ సౌత్ ఇండియా డైరెక్టర్ జానకి పుష్పనాథన్ చేతుల మీధుగా అవార్డ్ అందుకున్నారు. ఈ సంద ర్భంగా కేథరిన్ విద్యా సంస్థ అధినేత అలివర్ రాయ్ మాట్లా డుతూ సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు సహ కరించి ఈ గుర్తింపు పొందడం చాలా గర్వకారణం అని అలివర్ రాయ్ తెలిపారు.

ఇలాంటి గుర్తింపు విశాఖ జిల్లా రూరల్ లో ఏకైక పాఠశాల అని ఆయన అన్నారు.

### తన అభిమానులు, నాయకుల సూచనతోనే
## ఏ పార్టీలోనైనా చేరుతా : మాజీ మంత్రి బాలరాజు



మాట్లాడుతున్న మాజీ మంత్రి బాలరాజు

నర్సీపట్నం : తన అభిమానులు, నాయకులు, శ్రేయోభిలాషుల సూచనల మేరకే తాను ఏ పార్టీలో చేరాలనేది నిర్ణయం తీసుకుంటానని మాజీ మంత్రి పసుపులేటి బాలరాజు అన్నారు. శుక్రవారం నర్సీపట్నం శారదానగర్‌లోని తన నివాసం వద్ద ముఖ్య నాయకులు, అభిమానులు, శ్రేయోభిలాషులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బాలరాజు మాట్లాడుతూ కొన్ని అనివార్య కారణాల వల్ల జనసేన పార్టీకి రాజీనామా చేసినట్లు తెలిపారు. కార్యకర్తలు, తన అభిమానుల సూచనల మేరే ఏ పార్టీలో చేరుతాననేది నిర్ణయం తీసుకుంటానన్నారు. ఈ సందర్భంగా పలువురు బాలరాజు అభిమానులు, ముఖ్య నాయకులు మాట్లాడుతూ విశాఖ ఏజెన్సీలో బాలరాజు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశారన్నారు. మళ్ళ మన్య ప్రాంతానికి బాలరాజు అవసరం ఎంతైనా ఉందన్నారు. బాలరాజు ఏ నిర్ణయం తీసుకున్న ఆయన వెంటే నడుస్తామని చెప్పారు.

ఈ సమావేశంలో వివిధ మండలాలకు చెందిన మాజీ జెడ్పీటీసీలు, మాజీ ఎంపి పిలు, ఎంపిటిసిలు, బ్యాంక్ డైరెక్టర్, సర్పంచ్‌లు, మండల స్థాయి నాయకులు, అభి.మానులు పాల్గొన్నారు.

**మాధవధార వుడా క్వార్టర్స్ నందు గల సాగర్ స్వామి వారి ఇంటి నందు భారీగా అయ్యప్ప స్వామికి అంబలం పూజ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా వేదపండితులు రామకృష్ణ శర్మ వేదమంత్రాలతో అయ్యప్పస్వామికి పూజలు నిర్వహించి 21 రకాల ద్రవ్యాలతో అభిషేక కార్యక్రమాలు నిర్వహించారు. పూజ తదనంతరం మాలధారణ భక్తులకు కైంకర్యం ప్రసాదాలను కూడా ఏర్పాటు చేశారు.**

**ఈ కార్యక్రమంలో స్థానికులు, మాలధారణ భక్తులు వందల సంఖ్యలో పాల్గొన్నారు.**



# సిఆర్‌సి అమలు చేయాలని ధర్నా



నర్సీపట్నం : 11వ సిఆర్‌సి అమలు చేయాలని, సిపిఎస్ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఉద్యోగ, ఉపాధ్యాయ కార్మిక పెన్సనర్స్ సంఘాల ఐక్య కార్యచరణ సమితి ఆధ్వర్యంలో శుక్రవారం నర్సీపట్నం ఆర్డీవో కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు.

పై డిమాండ్లను వెంటనే పరిష్క రించాలని కోరారు. ఈ సందర్భంగా ఈ కార్య క్రమంలో ఎపిఎన్‌జిఒఎస్ నర్సీపట్నం తాలుకా యూనిట్ అధ్యక్షులు సిహెచ్.శ్రీనివాస రావు, సెక్రటరీ యాళ్ల కృష్ణ, జిల్లా అబ్జర్వర్ సత్య నారాయణ, జిల్లా జాయింట్ సెక్రటరీ ఆర్.సత్య నారాయణ, బి.సత్యనారాయణ, కెవి.రమణ, సహాయ కార్యదర్శి బి.సత్యవతి, ఉపాధ్యాయ సంఘ నాయకులు చిట్టియ్య, అప్పారావు, సూర్యప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి
### పోలీసులను ఆదేశించిన డిఐజి కె.రంగారావు



నర్సీపట్నం : ప్రమాదాలు జరిగే స్థలాన్ని గుర్తించి ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని డి ఐ జి కే. రంగారావు సూచించారు. శుక్రవారం నర్సీపట్నం ఏఎస్పీ కార్యాలయంలో ఆయన విజయభాను ప్రతినిధితో మాట్లాడుతూ ప్రజల్లో రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించాలని సూచించామన్నారు. తరచూ ప్రమాదాలు జరిగే స్థలం గుర్తించి ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. రౌడీ షీటర్ లను గుర్తించి వారికి కౌన్సిలింగ్ చేయాలని తెలిపామన్నారు. ప్రజల్లో పోలీసుల గౌరవాన్ని పెంచే విధంగా సాంఘిక కార్యక్రమాలు చేయాలని సూచించామన్నారు. పోలీస్ స్టేషన్ సబ్ డివిజన్ స్టేషన్ల తనిఖీలో భాగంగా విశాఖపట్నం జిల్లాలోని నక్కపల్లి పోలీస్ స్టేషన్ సందర్శించడం జరిగింది అన్నారు. అనంతరం నర్సీపట్నం ఎస్పీ కార్యాలయంలో రికార్డులను పరిశీలించారు .రికార్డులన్నీ పరిశీలించగా సంత ృప్తికరంగా ఉన్నాయని తెలిపారు. ఆయనతోపాటు జిల్లా ఎస్పీ అట్టాడ బాపూజీ ఉన్నారు. ఇటీవల ఆలిండియా లెవల్లో జిల్లా ఎస్పీకి మూడు అవార్డు రావడం పట్ల ప్రత్యేకంగా అభినందనలు తెలియజేస్తున్నాను అన్నారు. సమావేశంలో స్థానిక ఎస్‌పీ రిశాంత్ రెడ్డి ఉన్నారు.

## ప్రగ్యా ఠాకూర్ తీవ్రవాది అన్న వ్యాఖ్యలకు కట్టుబడతా : రాహుల్ గాంధీ



న్యూఢిల్లీ : బీజేపీ ఎంపీ ప్రగ్యా సింగ్ ఠాకూర్ తీవ్రవాది అంటూ చేసిన వ్యాఖ్యలపై తాను ముమ్మాటికీ కట్టుబడి ఉంటానని కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ పునరుద్ఘాటించారు.

అందుకు ఎలాంటి పరిణామాలనైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నానని శుక్రవారం స్పష్టం చేశారు. ఎంపీ ప్రగ్యాసింగ్ ఠాకూర్ తీవ్రవాదంటూ ట్విట్టర్ వేదికగా చేసిన వ్యాఖ్యలపై కట్టుబడి ఉంటా అని అన్నారు. అలా వ్యాఖ్యానించినందుకు మీపై చర్యలు తీసుకోవాలని బీజేపీ సభ్యులు డిమాండ్ చేస్తున్నారని విలేకరులు రాహుల్‌ను ప్రశ్నించగా.. పర్లేదు. ఎలాంటి ఇబ్బందీ లేదు. ఈ విషయంపై వారెలాంటి చర్యలు తీసుకున్నా నేను స్వాగతిస్తా అని తెలిపారు.

ప్రగ్యా సిద్ధాంతాలపై తనకు నమ్మకం లేదని, కానీ ఆమె అహింసా సిద్ధాంతాన్నే నమ్ముతున్నారని అన్నారు. గాడ్సే అహింసా వాదాన్నే నమ్ముకున్నారని, ప్రగ్యా కూడా అహింసా వాదాన్నే నమ్ముతున్నారని రాహుల్ అన్నారు.

మరోవైపు బీజేపీ ఎంపీ ప్రగ్యా ఠాకూర్ రాహుల్ వ్యాఖ్యలపై మండిపడ్డారు. కోర్టు తనకు క్లీన్‌చిట్ ఇచ్చినప్పటికీ కొందరు తీవ్రవాదంటూ వ్యాఖ్యానిస్తున్నారని, అది కూడా న్యాయ విరుద్ధమేనని ప్రగ్యా మండిపడ్డారు.

## సమస్యల పరిష్కారం కోరుతూ ఉద్యోగ జేఏసీ ధర్నా




కాకినాడ : రాష్ట్రంలో నూతన ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 5 నెలలు గడుస్తున్నా ఉద్యోగుల సమస్యలు పరిష్కారంలో దాటివేత ధోరణి అవలంభిస్తోందని తద్వారా ఉద్యోగుల్లో ఆందోళన నెలకొందని ఏపీ జేఏసీ పేర్కొంది. ఉద్యోగల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఏపీ జేఏసీ పిలుపు మేరకు జిల్లా జేఏసీ ఆధ్వర్యంలో కాకినాడ ఆర్డీవో కార్యాలయం ఎదుట శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా జేఏసీ జిల్లా చైర్మన్ బూరిగ ఆశీర్వాదం మాట్లాడుతూ నూతన ప్రభుత్వం రాకతో సమస్యలు పరిష్కారం అవుతాయని ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్స్ పెట్టుకున్న ఆశలు ఆడియాసలు అయ్యాయన్నారు.ముఖ్యమంత్రిని కలవడానికి చేసిన ప్రయత్నాలు విఫలం కావడంతో నిరసన వ్యక్తం చేస్తున్నామన్నారు.11వ పీఆర్సీ 2018 నుండి అమలు కావలసి ఉందన్నారు.ప్రతి 6నెలలకు చెల్లించాల్సిన కరువు భత్యం 3విడతల బకాయి అలాగే ఉందన్నారు. సీపీఎస్ రద్దుపై మంత్రి వర్గ ఉప సంఘం ఒక్కసారి సమావేశం కాలేదన్నారు.పీఆర్సీతో బాటు డీఏఅమలు చేయాలని కోరారు.సీపీఎస్ రద్దు చేయాలని కోరారు.ఇతర సమస్యలు తక్షణమే పరిష్కరించాలని కోరారు.నిరసనలలో భాగంగా డిసెంబర్ 10న జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నాలు, డిసెంబర్ 20న విజయవాడలో రాష్ట్ర స్థాయి ధర్నా జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు, ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్స్ పాల్గొన్నారు.

## హెచ్ఐవి బాధితులకు పౌష్టికాహారం వితరణ



కాకినాడ: విద్యతో పాటు అన్ని రంగాలలో విద్యార్థులు ప్రతిభ కనపరచాలని జాయింట్ కలెక్టర్ జి.రాజకుమారి అన్నారు.శుక్రవారం శ్రీరామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో హెచ్ఐవి బాధితులకు పౌష్టికాహారం జాయింట్ కలెక్టర్-2 రాజకుమారి చేతుల మీదుగా పంపిణీ చేసారు.ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు మంచి నడవడికతో విద్యనభ్యశించి ఉన్నత స్థానాలను అధిరోహించాలన్నారు. శ్రీరామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో అహ్లాదకరమైన వాతావరణంలో నిర్వహిస్తున్న విద్య, వైద్య,ఆధ్యత్మిక కార్యక్రమాలను ఆమె అభినందించారు.అనంతరం సుమారు 50 మంది హెచ్ఐవి సోకిన బాలికలకు , 25 మంది మహిళలకు నెలలకు సరిపడే పౌష్టికాహార పంపిణీ జెసి.రాజకుమారి అందజేసారు.అలాగే ఇటీవల విద్యుత్ షాక్‌కు గురై కట్టా రాజేశ్వరి కుమారుడునికి జెసి-2 చేతుల మీదుగా రూ.10వేలు ఆర్థిక సాయం అందజేసారు.హెచ్ఐవి బాధితులకు శ్రీ రామకృష్ణా సేవాసమితి చేస్తున్న సేవాకార్యక్రమాలను అభినందిస్తూ పాండిచ్చేరికి చెందిన వడ్లమూడి వెంకటరమణ లక్షరూపాయలు, విశ్రాంత బ్యాంకు మేనేజర్ బులుసు ఉదయ భాస్కర్‌రూ25 వేలు విరాళంగా అందజేసారు. ఈ కార్యక్రంలో సమితి అధ్యక్షులు సి. సూర్యనారాయణ, ఉపాధ్యక్షులు గోకెడ రాంబాబు,కార్యదర్శి కెఎస్‌వి. ప్రసాద్,ఉండవల్లి బాపిరాజు,పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.అప్పారావు, సమితి సభ్యులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా అరబ్బీ పాఠశాల ప్రారంభోత్సవం



అమలాపురం: నానాటికీ దిగజారి పోతున్న ముస్లింల అబ్యున్నతికి ప్రతిఒక్క ముస్లిం పాటు పడాలని ముస్లిం మత నాయకులు మొహమద్ అమీర్ పేర్కొన్నారు. స్థానిక ముస్లిం వీధిలోని హజరత్ సయ్యద్ ఖ్వాజా బాబా దర్గా వద్ద శుక్రవారం అరబ్బీ పాఠశాల ( మద్రస) ను ఆయన ప్రారంభించారు. అనంతరం కోనసీమ ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మొహమద్ బషీర్ మాట్లాడుతూ ముస్లిం తల్లి తండ్రులు వారి పిల్లలను విధిగా అరబ్బీ చదివిన నాడే పవిత్ర ఖురాను ఆవస్యకత తెలుస్తుందని ఆయన పేర్కొన్నారు. అప్పుడే ముస్లింల అభివృద్ధి జరుగుతుందన్నారు. ఖ్వాజా బాబా దర్గా వద్ద ప్రతీ రోజు ఉదయం 6 గంటల నుండి 8 గంటల వరకు ,సాయంత్రం. 6 గంటల నుండి 8 గంటల వరకు ఉచితంగా భోదించనున్నట్లు బషీర్ తెలిపారు.ఈ అవకాశాన్ని కోనసీమ ముస్లిం సోదరులు సద్వినియోగ పరచుకోవాలని ఆయన సూచించారు. అనంతరం ఫాతిహా ఖానీ నిర్వహించారు. అలాగే దర్గా కమిటీ నాయకులు మొహమద్ బషాజాన్ సాజిద్ హజారీ విద్యార్థులకు ఖురానుతో పాటు పాఠ్యపుస్తకాలు ఉచితంగా అందజేసారు. ఈ కార్యక్రమంలో కోనసీమ ముస్లిం గౌరవ అద్యక్షులు మొహమద్ ఆజమ్, నవాజ్ బేగం , ఆలీషా, రాజేష్, షఫీవుల్లా, షరీఫ్, వఫాఅబ్బాస్, గులాం ముస్తఫా, హాజీఖాన్, మెహిద్దీన్, ఆలీ, యం.డి. ఖదర్, మరియు మసీద్ ఇమామ్ రహమాన్ తదితరులు పాల్గొన్నారు.

## సీపెట్‌లో ఎస్సీ నిరుద్యోగ యువతకు ఉచిత నైపుణ్యాభివృద్ధి శిక్షణ

కాకినాడ : భారత ప్రభుత్వ సంస్థ సీపెట్ (సిఐపిఈటి)లో ప్లాస్టిక్ ,అనుబంధ సంస్థలలో ఎస్సీ నిరుద్యోగ యువతకు కృష్ణా జిల్లా గన్నవరం మండలం సూరంపల్లిలో ఉచిత నైపుణ్యాభివృద్ధి శిక్షణ,మరియు ఉపాధి కల్పించడం జరుగుతుందని ఆసంస్థ డైరెక్టర్ అండ్ హెడ్ వి.కిరణ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.సీపెట్ ఆధ్వర్యంలో సుమారు 200ల ఉద్యోగాల భర్తీ కొరకు ఉచిత భోజనవసతి సదుపాయాలతో మెషీన్ ఆపరేటర్ అసిస్టెంట్- ఇంజక్షన్ మౌల్డింగ్(3నెలలవ్యవధి),మెషీన్ ఆపరేటర్- ప్లాస్టిక్స్ ప్రాసెసింగ్ (4నెలల వ్యవధి)లపై నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు.10వతరగతి, ఇంటర్,ఐటిఐ, డిప్లమో పాస్ లేదాఫెయిల్ కనీస విద్యార్హత కలిగి 18 నుంచి 30 సం॥ల మధ్య వయస్సు గల ఎస్సీ నిరుద్యోగ యువత ఈ శిక్షణకు అర్హులన్నారు.శిక్షణా సమయంలో సిఐపిఈటి ఉచిత భోజన వసతి,అనంతరం సర్టిఫికేట్‌తో పాటు ఉదోయగ అవకాశం కలిపిస్తారన్నారు.అర్హులైన ఎస్సీ యువత ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు.మరిన్ని వివరాలకు సీపెట్ (సిఐపిఈటి) ప్రతినిధి కె.సుందర్‌రావు( 7206031542) ను సంప్రదించాలన్నారు

## తీవ్ర అనారోగ్యంతో బాధపడేవారికి పింఛన్లు

శ్రీకాకుళం: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నవ శకం కార్యక్రమంలో భాగంగా తీవ్ర అనారోగ్యంతో బాధపడేవారికి పింఛన్ల రూపంలో ఆర్థిక సహాయం అందించుటకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందని జిల్లా కలెక్టర్ జె నివాస్ అన్నారు. జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల వైద్యులతో ప్రభుత్వం సూచించిన మేరకు తీవ్ర అనారోగ్యం కారణంగా బాధపడుతున్న వారి వివరాల సేకరణపై శుక్ర వారం జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ప్రభుత్వం సూచించిన మేరకు తలసేమియా మేజర్,సికిల్ సెల్ ఎనీమియా,సివియర్ హీమోఫీలియా, బైలేటరల్ ఎలీఫాన్టియాసిస్ (బోదకాలు) - గ్రేడ్ 4, నడవలేని స్థితిలో గల పేరాలిసిస్(పక్షవాతం),ప్రమాదం కారణంగా మంచం పట్టినవారు మరియు అన్ని కండరాలు బిగుసుకు పోవడం వలన మంచం పట్టినవారు, 3,4,5 దశల్లో ఉన్న కిడ్నీ రోగులు మూడు నెలల సమయంలో సీరం క్రియాటిన్ 5 ఎం.జికి పైబడి కనిపించడం, సోనో గ్రాఫిక్ పరీక్షలలో 8 సెం.మీ కంటే తక్కువగా కిడ్నీ పరిమాణం ఉన్నట్లు ధ్రువపడినవారు, జి.ఎఫ్.ఆర్ 15 ఎం.ఎల్. కంటే అధికంగా ఉన్న వ్యాధిగ్రస్తులుబీ లెప్రసి వలన బహుళ అవయవాల లోపం కలిగిన వారు., వై యస్ ఆర్ ఆరోగ్య శ్రీ క్రింద కిడ్నీ, కాలేయం, గుండె ట్రాన్స్ ప్లాంటేషన్ జరిగినవారికి పింఛను వర్తింపజేయుటకు ప్రభుత్వం చర్యలు చేపడుతుందని చెప్పారు. సంబంధిత వ్యాధులకు సంబంధించిన వ్యక్తుల జాబితాలు సేకరించాలని కలెక్టర్ ఆదేశించారు.

## గిన్నీస్ బుక్ మరియు లిమ్కాబుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో శ్రీ చైతన్య విద్యార్థులు

అమలాపురం: శ్రీచైతన్య స్కూల్ విద్యార్థులు ప్రపంచ మధుమేహ దినోత్సవాన్ని పురస్కరించుకొని శ్రీచైతన్య స్కూల్ మరియు వి.జి.ఆర్. డయాబెటిస్ హాస్పిటల్ వారు సంయుక్తంగా నిర్వహించిన "మధుమేహం పై అవగాహన మరియు నివారణ" అనే అంశం పై నిర్వహించిన వ్యాసరచన పోటీలలో అమలాపురం అబ్బిరెడ్డి వారి వీధి శ్రీచైతన్య స్కూల్ విద్యార్థులు అత్యధికంగా పాల్గొని 12 మంది విద్యార్థులు అత్యుత్తమ ప్రదర్శన కనబర్చినందుకుగాను ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన గిన్నిస్ వరల్డ్ రికార్డ్లో స్థానం సంపాదించడానికి అటెంప్ట్ చేశారని శ్రీ చైతన్య స్కూల్ అకడమిక్ డైరెక్టర్ శ్రీమతి సీమ తెలిపారు. ఈ అంశంపై నిర్వహించిన వ్యాసరచన పోటీలో పాల్గొనటం ద్వారా గిన్నిస్ వరల్డ్ రికార్డ్ తో పాటు లిమ్ కాబుక్ ఆఫ్ రికార్డ్స్, వండ్బుక్ ఆఫ్ రికార్డ్స్, గోల్డ్ స్టార్ రికార్డ్స్ మరియు 8 ప్రపంచస్థాయి రికార్డ్స్ లో స్థానం లభించడానికి దోహదపడిన శ్రీచైతన్య విద్యార్థులను వి.జి.ఆర్. డయాబెటిస్ హాస్పిటల్ అధినేత డా. శ్రీ వేణుగోపాలరెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. ఈపోటీలో ఆంధ్రప్రదేశ్ లోని అన్ని జిల్లాలకు చెందిన సుమారు 500 పాఠశాలలనుండి 40వేల మంది విద్యార్థులు పాల్గొన్నారు. వీరిలో 24 వేల మంది విద్యార్థులు శ్రీచైతన్య విద్యార్థులే కావడం గర్వకారణం. వి.జి.ఆర్. డయాబెటిస్ హాస్పిటల్ వారు "మధుమేహంపై అవగాహన మరియు నివారణ" అనే అంశంపై నిర్వహించిన వ్యాసరచన పోటీలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఒకే స్కూల్ నుండి ఇంతమంది విద్యార్థులు పాల్గొనడం ఇదే ప్రథమం. అత్యుత్తమ ప్రదర్శన కనబరచిన 1500 మంది శ్రీచైతన్య విద్యార్థులకు ప్రశంసాపత్రాలు మరియు షీల్డ్సును శ్రీచైతన్య విద్యాసంస్థల చైర్మన్ డా. బి.యస్.రావు , పద్మశ్రీ అవార్డు గ్రహీత శ్రీతుర్లపాటి కుటుంబరావు, లావు శ్రీ కృష్ణదేవరాయలు (యమ్.పి., నరసరావుపేట), ఉండవల్లి శ్రీదేవి (యమ్.యల్.ఎ, తాడికొండ), మల్లాది విష్ణు (యమ్.యల్.ఎ, విజయవాడ సెంట్రల్) మరియు వి.జి.ఆర్. డయాబెటిస్ హాస్పిటల్ అధినేత డా. శ్రీ వేణుగోపాలరెడ్డిల చేతులమీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులను అభినందించారు.

## తురగాకు ఘన సన్మానం



కాకినాడ: ఆల్ ఇండియా పోస్టల్ ఎంప్లాయిస్ గ్రూప్ ఆధ్వర్యంలో కాకినాడ నగరానికి చెందిన విశ్రాంత ఉద్యోగి కామ్రేడ్ తురగా సూర్యారావును ఘనంగా సన్మానించారు.శుక్రవారం తెనాలి రావి ఫంక్షన్ హాలులో 38వ ఆల్ ఇండియా పోస్టల్ ఎంప్లాయిస్ గ్రూపు సి ద్వి వార్షిక మహా సభలు ఘనంగా నిర్వహించారు. ఈమహాసభలు అధ్యక్షు కార్యదర్శులు శంకర నారాయణ, కామ్రేడ్ డి ఏ.ఎస్.ఏవి.ప్రసాద్ ఆధ్వర్యంలో డి.ఎల్.కాంతా రావు పోస్టల్ కళాపరిషత్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పూర్వపు యూనియన్ లీడర్‌గా పనిచేసిన వారిని ఘనంగా సన్మానం చేసారు.దీనిలో భాగంగా తూర్పుగోదావరిజిల్లా కాకినాడ నగరానికి చెందిన కామ్రేడ్ తురగా సూర్యారావు యూనియన్‌కు చేసిన సేవలకు గుర్తింపుగా దుశ్శాలువ,పూల గుచ్ఛం అందించి ఘనంగా సన్మానం చేసారు.

ఈసందర్భంగా తురగా మాట్లాడుతూ పూర్వపు యూనియన్ నాయకులను గుర్తించి సన్మానించడం ఎంతో ఆనందంగా ఉందని ఇటువంటి కార్యక్రమాలు నిర్వమిస్తున్న నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## సమాచార శాఖ డిడిగా మనోరంజన్ బాధ్యతలు





కాకినాడ : తూర్పుగోదావరిజిల్లా సమాచార శాఖ ఉప సంచాలకులుగా జి.మనోహర్ శుక్రవారం పూర్తి అదనపు బాధ్యతలు స్వీకరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మురళీధర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసారు.ఈసందర్భంగా కలెక్టర్ మనోరంజన్‌కు శుభాకాంఓలు తెలిపారు.ప్రబుత్వం అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాల సమాచారం ఎప్పటికప్పుడు ప్రజలకు తెలిసే విధంగా ప్రచారం చేయాలని డిడికి సూచించారు. అనంతరం డిడి మనోరంజన్ జాయింట్ కలెక్టర్ లక్ష్మీశ,జెసీ-2 రాజకుమారి, డిఆర్వో సత్తిబాబులను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.ఈసందర్భగా వారు నూతనంగా డిడిగా భాధ్యతలు చేపట్టిన మనోరంజన్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

## అమరావతి పేరుతో రైతులను ముంచేశాడు బాబు



తాడేపల్లి : రాజధానిలో ఇల్లే కట్టలేని వ్యక్తి ఇక రాజధానిని ఏం నిర్మిస్తాడని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడిపై వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అంబటి రాంబాబు ధ్వజమెత్తారు. అమరావతి మీద అంత ప్రేమ ఉంటే రాజధానిలో ఇల్లు ఎందుకు కట్టకోలేదని ప్రశ్నించారు. శుక్రవారం తాడేపల్లిలోని పార్టీ కార్యా లయంలో ఆయన మాట్లాడుతూ.. రాజధాని విషయం లో చంద్రబాబు అనేక మోసాలకు పాల్పడ్డారని విమర్శించారు. ఏ దేశం వెళ్తే ఆ దేశ రాజధాని తరహాలో రాజధాని నిర్మిస్తామని అబద్ధాలు చెప్పారని మండిపడ్డారు.

చంద్రబాబు అమరావతి పర్యటనలో ఆయనపై రాళ్ల, చెప్పు వేయడానికి కిరాయి రౌడీలు అవసరమా.. ఎవరో కడుపు మండిన వాడు రాయి, చెప్పు వేసి ఉంటాడని దుయ్యబట్టారు. రాజధానిలో రైతులపై రియల్ ఎస్టేట్ వ్యాపారులపై అన్యాయంగా కేసులు పెట్టారని, అందుకే వాళ్లు కడుపు మంటతో నిరసన తెలిపారని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఏదో ఒక రూపంలో వివాదం చేయాలని ప్రతిపక్షనేత చంద్రబాబు చూస్తున్నారని, కోడెల శివప్రసాద్‌రావు మరణం, ఇసుక విషయంలో కూడా ఇలానే చేశారని ఆయన విమర్శించారు. అమరావతిని చంద్రబాబు ఒక భ్రమరావతిగా మార్చాడని, రాజధానిలో వేల కోట్ల అవినీతి పాల్పడ్డారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై విచారణ కమిటీ వేశామని స్పష్టం చేశారు. రాజధానిలో రూపాయి ఖర్చు చేసి పది రూపాయలు ఖర్చు చేసినట్లు చూపించారని దుయ్యబట్టారు. అమరావతి అద్భుతమైన రాజధాని అయితే శాశ్వత బిల్డింగ్‌లు ఎక్కడ ఉన్నాయని, అసలు అమరావతిలో ఏం కట్టించావని బాబును నిలదీశారు.

రాజధాని పేరుతో అక్రమాలకు పాల్పడ్డారని, పంటలు తగలబెట్టారని విమర్శించారు. గతంలో ప్రధాని నరేంద్రమోదీ వస్తే నల్ల రిబ్బన్ బ్యానర్లు, ఫ్లెక్సీలతో నిరసన తెలిపిన చంద్రబాబు.. ఇప్పుడు ఎందుకు సాష్టాంగ నమస్కారం పెట్టారని.. మోదీకి భయపడి పెట్టారా అని ప్రశ్నించారు. బాబు ఎన్ని నమస్కారాలు పెట్టిన ప్రజలు నమ్మరని స్పష్టం చేశారు.

రాజధానిలో అభివృద్ధి ఏం జరగలేదని.. కేవలం గేదెలు, గొర్రెలు మేస్తున్నాయని అంబటి రాంబాబు ఎద్దేవా చేశారు.

## నిందితులను కఠినంగా శిక్షిస్తా

*- 100 నంబర్‌కు కాల్‌చేయాల్సింది - మహమూద్ అలీ*

హైదరాబాద్ : దేశ వ్యాప్తంగా సంచలన సృష్టించిన వెటర్నరీ డాక్టర్ ప్రియాంకారెడ్డి ఉదంతంపై తెలంగాణ హోం మంత్రి మహమూద్ అలీ స్పందించారు. ప్రియాంకారెడ్డి హత్యకేసులో నిందితులను కఠినంగా శిక్షిస్తామని పేర్కొన్నారు. తన సోదరికి ఫోన్ చేసే బదులు బాధితురాలు 100 నంబరుకు కాల్ చేసి ఉంటే పరిస్థితి మరోలా ఉండేదని అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలో పోలీసు వ్యవస్థ పటిష్టంగా ఉందని... ప్రియాంకారెడ్డి చేసిన చిన్న పొరపాటు వల్లే ఇంతటి ఘోరం జరిగిందని వ్యాఖ్యానించారు. ప్రియాంకారెడ్డి కుటుంబసభ్యులను శుక్రవారం ఆయన పరామర్శించారు.

ప్రియాంకారెడ్డికి జరిగిన అన్యాయం తనను తీవ్రంగా కలిచివేసిందన్నారు. 'షాద్‌నగర్‌లో జరిగిన ఘటన విచారకరం. దేశ వ్యాప్తంగా ఇలాంటి ఘటనలు జరుగుతూనే ఉన్నాయి. హన్మకొండలో కూడా చిన్నారిపై అత్యాచారం జరిగింది. ఈ కేసులో నిందితుడికి ఉరిశిక్ష పడేలా కఠిన చర్యలు తీసుకున్నాం. ప్రియాంక కేసును కూడా స్వల్పకాలంలో ఛేదించారు. నలుగురిని అరెస్టు చేశారు.

లోతుగా విచారణ జరిపించి నిందితులకు శిక్ష వేయిస్తాం. ఇక్కడి పోలీసులు అప్రమత్తంగానే ఉన్నారు. అయితే ఉన్నత విద్యనభ్యసించి కూడా ప్రియాంక ఇలాంటి పొరపాటు చేయడం విచారించదగ్గ విషయం. రాత్రి సమయంలో తన సోదరికి ఫోన్ చేసే బదులు 100కి ఫోన్ చేయాల్సింది. పోలీసులు 3 నిమిషాల్లో అక్కడికి చేరుకునే వారు.

పరిస్థితి చేయిదాటి పోకుండా ఉండేది' అని మహమూద్ అలీ పేర్కొన్నారు. కాగా రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ మండలం చటాన్‌పల్లి గ్రామ శివారులోని రోడ్డు బ్రిడ్జి కింద తగలబడిన స్థితిలో ప్రియాంకారెడ్డి మృతదేహాన్ని పోలీసులు గుర్తించిన విషయం తెలిసిందే.

# పూర్వవిద్యార్ధులు మేధో సహకారం అందించండి

- ఏయూ పూర్వవిద్యార్ధుల సమావేశ నిర్వహణపై సమీక్ష
- వ్యవస్థాపక అధ్యక్షులు గ్రంధి మల్లికార్జున రావు (జిఎంఆర్)



ఆంధ్ర విశ్వకళాపరిషత్ : ఆంధ్ర విశ్వ విద్యాలయానికి పూర్వ విద్యార్ధులే నిజమైన సంపదగా నిలుస్తారని, వర్సిటీకి వీరు మేధోసహకారం అందించాలని ఆంధ్ర విశ్వవిద్యాలయం పూర్వ విద్యార్ధుల సంఘం (అపూస) వ్యవస్థాపక చైర్మన్ గ్రంధి మల్లి కార్జున రావు (జిఎంఆర్) అన్నారు. శుక్రవారం ఉదయం ఆంధ్ర విశ్వ విద్యాలయం పూర్వవిద్యార్ధుల వార్షిక సమావేశం వేవ్స్ 2019 నిర్వహణపై ఆయన కార్యవర్గ సభ్యులతో సమావేశమై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా స్థిరపడిన ఏయూ పూర్వవిద్యార్ధులు తమ అనుభవాన్ని, మేధస్సును విశ్వవిద్యాలయం ఉన్నతికి వినియోగించాలని సూచించారు. విశ్వవిద్యాలయ ఆచార్యులు ఎంటర్ ప్యూనర్‌షిప్‌ను ప్రోత్సహించా లన్నారు. అమెరికా, బెంగళూరులలో పూర్వ విద్యార్ధుల సంఘం శాఖలను ఏర్పాటు చేయాలని సూచించారు. ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి మాట్లా డుతూ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రాష్ట్ర ముఖ్య మంత్రి వై.ఎస్ జగన్ మోహన రెడ్డి హాజరు అవుతారన్నారు.

రాజ్యసభ సభ్యులు వి.విజయసాయి రెడ్డి, విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, రాష్ట్ర మంత్రులు సమావేశానికి హాజరవు తున్నారన్నారు. సంఘం చైర్మన్ ఆచార్య బీల సత్యనారా యణ మాట్లా డుతూ డిసెంబర్ 13న జరిగే పూర్వవిద్యార్ధుల సంఘం వార్షిక సమావేశానికి పూర్వ విద్యార్ధు లందరూ తరలి రావాలని పిలుపునిచ్చారు.

సమావేశానికి విచ్చేసే పూర్వవిద్యార్ధులను ఆహ్వా నం పలుకుతూ విశాఖపట్నం విమానాశ్రమంలో ప్రత్యేక స్వాగత ఏర్పాట్లు చేయాలని నిర్ణయిం చినట్లు తెలిపారు.

కార్యక్రమంలో సంస్థ ఉపాద్యక్షుడు మాజీ డీజీపీ ఎన్.సాంబశివ రావు, రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్, కార్యదర్శి బి.మోహన వెంకట రామ్, సంయుక్త కార్యదర్శి కుమార్ రాజ,జేమ్స్ స్టీఫెన్, ఆడిటర్ ఏ.చంద్రశేకర్, రాంజీ, భువన, ఆచార్య వెంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

## హిందూధర్మపరిరక్షణ కోసం
# ఎటువంటి త్యాగాలకైనా సిద్ధం

- ధర్మాన్ని ఆచరించటమే నిజమైన నిత్యపూజ
- సమరత సేవా ఫౌండేషన్ సేవలు భేష్
- విశాఖ శ్రీ శారదా పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్ర సరస్వతీ మహాస్వామి




విశాఖపట్నం : హిందూ ధర్మ పరిరక్షణ కోసం విశాఖ శ్రీ శారదా పీఠం ఎటువంటి త్యాగాలకైన సిద్ధంగా ఉంటుందని విశాఖ శ్రీ శారదా పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ స్వరూపానందేంద్ర సరస్వతీ మహ స్వామి వారు పిలుపు నిచ్చారు. విశాఖ శ్రీ శారదా పీఠంలో శు క్రవారం జరిగిన సమరసత సేవా ఫౌండేషన్ సర్వసభ్య సమావేశంలో ముఖ్య అతిధిగా పాల్గొని ప్రస్తుతం హిందూమతం ఎదుర్కొంటున్న విపత్కర పరిస్థితులపై మాట్లా డారు. ఒకప్పుడు హిందూమతాన్ని దెబ్బతీయడానికి విదేశీయ మతాలు ప్రయత్నిస్తే ఇప్పుడు స్వదేశీయులే తమ రాజకీయ స్వార్థాల కోసం మతం అనే ముసుగు ద్వారా సనాతన భారతీయ ధర్మాని, సాంప్రదాయలను దెబ్బతీయడానికి వెనుకంజ వేయకపోవడం పట్ల విచారం వ్యక్తం చేశారు. విశ్వాసంతో కూడిన హిందుమతంలో ధర్మాన్ని ఆచరించటమే నిజమైన నిత్యపూజగా అభివర్ణించారు. మానవునికి కష్టాలు సహజమని, దీనిని కూడా హిందూమతానికి ముడిపెట్టి విషతుల్య ప్రచారం చేసే స్థాయికి దిగజారి పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. అంతకు ముందు ఆయన శ్రీ శారదా పీఠం హిందూ ధర్మం కోసం తిరుమల తిరుపతి దేవస్థానం ద్వారా గిరిజన, హరిజన గ్రామాలు, వాడలు, కాలనీలలో చేపట్టిన అనేక ఆధ్యాత్మిక కార్యక్రమాలను సుదీర్ఘంగా వివరించారు. ముఖ్యంగా నగర వాసులకు నమ్మకం తక్కువని, భక్తి ఎక్కువ వుంటుందని, అదే గిరిజన, హరిజన, మత్యకార ప్రాంతాలల్లో అయితే నమ్మకమే ప్రధా నంగా గ్రామదేవతలను తల్లిగా కొలుస్తారని పలు ఆసక్తికర విషయాలను ఉదహరిస్తూ పేర్కొన్నారు. ధర్మప్రచారం కోసం రాష్ట్ర వ్యాప్తంగా విస్త ృత సేవలు అందిస్తున్న సమరసత సేవా ఫౌండేషన్‌కు తమ వంతు సహాయసహకారాలు అందిస్తామని తెలియజేసారు.

రాష్ట్ర ప్రభుత్వం హిందూధర్మపరిరక్షణ, దేవాలయాల పరిరక్షణకోసం, అర్చకుల అభివ ృద్ధికోసం చేస్తున్న క ృషిని కొనియాడారు. సమరసత సేవా ఫౌండేషన్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కె.సునీల్ కురమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రచారకలు ముద్దు సాయిరాం, ఉత్తరాంధ్ర జిల్లాల ధర్మప్రచారకులు రేజేటి నరసింహాచార్యులు, జిల్లా కన్వీనర్ శరగడం సత్యనారాయణ, జిల్లా ధర్మ ప్రచారకులు ఆడారి గంగాధర్, డివిజన్ సభ్యులు పోతు రంగారావు, భణిక దేముడు, లలిత తదితరులు పాల్గొన్నారు.

# ఆరేళ్ల కనిష్టానికి జీడీపీ




న్యూఢిల్లీ: దేశీయ ఆర్థిక వృద్ధి ఊహించినదానికంటే కనిష్టానికి పడిపోయింది. ప్రభుత్వం తాజాగా శుక్రవారం విడుదలచేసిన గణాంకాల ప్రకారం క్యూ2లో క్యు2లో జీడీపీ 4.5 శాతానికి పడిపోయింది. ఇది ఆరేళ్ల కనిష్టం. ప్రైవేట్ పెట్టుబడులు బలహీనపడడం, కన్జూమర్ డిమాండ్ మందగమనం, అంతర్జాతీయ మాంద్య పరిస్థితులు..ఎకానమీపై ప్రభావం చూపినట్టు నిపుణులు భావిస్తున్నారు. జీడీపీ వృద్ధి మరోసారి 5 శాతం కంటే కిందికి పడిపోయింది. గతంలో 2013 జనవరి-మార్చిలో జీడీపీ 4.3 శాతంగా నమోదయింది. గత ఏడాది క్రితం ఇదే త్రైమాసికంలో 7.5 శాతంగా ఉంది. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ దేశ ఆర్థిక వృద్ధిలో మందగమనం ఉంది కానీ మాంద్య పరిస్థితులు లేవని,పురోగతికి అనేక చర్యలు తీసుకుంటున్నామని రెండు రోజుల క్రితం ప్రకటించినప్పటికీ సెప్టెంబర్ త్రైమాసికంలో జీడీడీ ఆరున్నర సంవత్సరాల కనిష్టాన్ని నమోదు చేసింది. ఈ ఆర్థిక సంవత్సరం జూలై-సెప్టెంబర్ త్రైమాసి కంలో భారత జీడీపీ 4.5 శాతం వృద్ధిని సాధించినట్లు నేషనల్ స్టాటిస్టికల్ విభాగం శుక్రవారం వెల్లడించింది. మరోవైపు దేశీయ ఎకానమీ గత ఆరేళ్లలో అత్యంత కనిష్ఠ వృద్ధిని సెప్టెంబర్ త్రైమా సికంలో నమోదు చేయవచ్చని రాయిటర్స్ పోల్ ఇప్పటికే అంచ నావేసిన సంగతి తెలిసిందే. ఇది 4.7 శాతానికి పరిమితం కావచ్చని అంచనా వేయగా, మరింత కిందికి దిగజారడం గమనార్హం.

## 125 మంది గీతం ఎంబిఏ విద్యార్ధులకు ఉద్యోగాలు

సాగర్‌నగర్ : ఇంజనీరింగ్‌తో పాటు ఎంబిఎ కోర్సు అభ్యసిస్తున్న గీతం విద్యార్ధుల కోసం ప్రముఖ కార్పొరేట్ కంపెనీలు పోటీపడుతున్నాయి. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్‌లో గత వారం రోజులుగా జరుగుతున్న ప్రాంగణ నియామకాలలో 125 మంది ఎంబిఎ విద్యార్థులు ఉద్యోగాలు సాధించినట్లు ఇనిస్టిట్యూట్ డైరక్టర్ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు తెలిపారు.బ్యాంకింగ్ రంగానికి సంబంధించి ఐసిఐసిఐ బ్యాంక్ 35 మంది ఎంబిఎ విద్యార్థులను ఎంపిక చేయగా హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్‌కు 26 మంది విద్యార్థులు ఎంపికయ్యారని ఆయన వెల్లడించారు. పలు ఆర్థిక సంస్థలు ముఖ్యంగా ఇన్‌వెస్కో, ముత్తూట్ ఫైనాన్స్, ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీలకు మరో 30 మంది విద్యార్థులు ఎంపికయ్యారని అలాగే ప్రముఖ కార్పొరేట్ సంస్థలు ఐటిసి, ఆదిత్య బిర్లా, మేరికో, కోల్గేట్, హెచ్‌యుఎల్‌తో ఈ ప్రాంగణ నియామకాలను నిర్వహించాయని ఆయన తెలిపారు. రిలయన్స్ ఇండియా లిమిటెడ్, ఫ్రెంచ్ బహుళజాతి సంస్థ ఆల్‌స్టామ్‌లలో ఎంబిఎ హెచ్‌ఆర్ విభాగాలలో పనిచేయడానికి గీతం విద్యార్థులు ఎంపికయినట్లు డైరక్టర్ వివరించారు. ఎపికైన విద్యార్థులకు దాదాపు రూ.9 లక్షల వరకు వార్షిక వేతనం లభించనున్నదని వెల్లడించారు. విద్యార్థుల ప్రతిభను గీతం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ, ఇనిస్టిట్యూట్ డైరక్టర్ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు అభినందించారు. యురోపియన్ కన్సల్టెన్సీ సంస్థ అలెన్ టెక్నాలజీతో పాటు సిటీ యునియన్ బ్యాంకు, ఎస్‌బిఐ కార్డు, గాటీ, రామ్‌కో సిమెంట్స్, ఐసిఐసిఐ సెక్యూరిటీస్, టిసిఎస్, ఫ్లిప్‌కార్ట్ వంటి మరో 50 సంస్థ ప్రాంగణ నియామకాలు నిర్వహించనున్నాయని ప్లేస్‌మెంట్ అధికారి ఉమాదేవి పేర్కొన్నారు.

చదవండి
చదివించండి విజయభాను

## ప్రోఎన్విరో సంస్థ సేవలు వినియోగించుకోవాలి



విశాఖ సిటీ : మహావిశాఖ నగర ప్రజలకు తెలియజేయునది ఏమనగా, ప్రోఎన్విరో సంస్థ వారు, వారి యొక్క విస్తృతమైన అనుభవముతో భవన నిర్మాణ వ్యర్ధముల నుండి శాస్త్రీయ పద్ధతులలో రీసైకిలింగ్ చేయు పక్రియను కాపులుప్పాడ నందు అభివృద్ధి చేసియున్నారు. సదరు సంస్థ యొక్క సేవలను వినియోగించుటకు గాను జి.వి.యం.సి వారు సదరు సంస్థను నియమించియున్నారు.

మహావిశాఖ నగరపాలక సంస్థ పరిధి నందు రోడ్డు మార్జినలో మరియు వీధులందు విచ్చలవిడిగా భవన నిర్మాణ మరియు కూల్చివేత వ్యర్ధములు పారవేయుట నిషేధించబడినది. ఇందుకు అతిక్రమించినయెడల భారీ జరిమానా మరియు ప్రాసిక్యూషన్ వగైరా చర్యలు చట్టప్రకారం తీసుకొనబడును.

భవన యజమానులు వారి నిర్మాణ వ్యర్థాల సేకరణ కొరకు హెల్ప్ లైన్ నెం. 8008182277 మరియు టోల్ ఫ్రీ నెం. 1800-42500009 ద్వారా సంబంధిత ఏజన్సీకి తెలియచేయాలి.

కావున సదరు ప్రోఎన్విరో సంస్థ వారి సేవలు వినియోగించుకొని మహా విశాఖ నగరపాలక సంస్థ వారితో సహకరించి, 'స్వచ్ఛవిశాఖ' పరిశు భ్రతకు మీ సంపూర్ణమైన తోడ్పాటును అందించవలసినదిగా ఇందుమూలంగా కోరడమైనది. పూర్తి వివరములు కొరకు http://www.gvmc.gov.in వెబ్ సైటు చూడగలరు.

## నూతన క్యాలెండర్ ఆవిష్కరణ : టీటీడీ చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి

తిరుపతి: నూతన సంవత్సర ఆంగ్ల క్యాలెండర్లను టీడీపీ చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆన్‌లైన్‌లో క్యాలెండర్‌ను బుక్ చేసుకుంటే వెంటనే వారికి అందజేస్తామన్నారు. త్వరలోనే శ్రీవారి డైరీలను అందుబాటులోకి తెస్తామన్నారు. శ్రీరంగం తరహాలో తిరుమలలో 10 రోజుల పాటు వైకుంఠ ద్వారాలను తెరిచి ఉంచాలా లేదా అన్న విషయంపై ఆగమ సలహాదారులతో చర్చిస్తున్నామన్నారు. ఆర్జిత సేవల రద్దుపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదన్నారు. భారమైనా సరే దూపదీపనైవేద్యాలకు నోచుకోని ఆలయాలను టీటీడీ పరిధిలోకి తీసుకుంటామన్నారు.

ఈవో అనిల్ కుమార్ సింఘాల్మా ట్లాడుతూ డిసెంబర్ 1వ తేదీ నుంచి దేశంలోని అన్ని టీటీడీ సమాచార కేంద్రాలలో క్యాలెండర్లు భక్తులకు అందుబాటులో ఉంటాయన్నారు.

# ప్రశాంత్ కిషోర్‌కు మరో ప్రాజెక్టు..!



న్యూఢిల్లీ: దేశ వ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు పొందిన ప్రముఖ ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ వెంట రాజకీయ పార్టీలు లైన్ కడుతున్నాయి. తమ పార్టీకి సలహాదారుడిగా వ్యవహరిం చాలంటూ దేశంలోని ప్రముఖ నేతలంతా అభ్యర్థిస్తున్నారు. ఎన్నికలు వస్తున్నా యంటే చాలు.. ప్రశాంత్ అపాయింట్‌మెంట్ కోసం ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు. ప్రధాని నరేంద్ర మోదీని తొలిసారి సీఎం పీఠంపై కూర్చోబెట్టడంలో ప్రశాంత్ అద్భుతమైన విజయం సాధించారు. దీంతో 2014 సార్వత్రిక ఎన్నికలు ఆయనకు మంచి గుర్తింపును తెచ్చిపెట్టాయి. ఆ తరువాత బిహార్‌లో నితీష్ కుమార్ కూటమి విజయం, పంజాబ్‌లో అమరిందర్ సింగ్ గెలుపుకోసం విశేషంగా కృషి చేసి విజయం సాధించారు. ఆ తరువాత ఆయన క్రేజ్ అమాంతం పెరిగిపోయింది. దీంతో పశ్చిమ బెంగాల్‌లో తిరుగులేని శక్తిగా అవతరించిన తృణమూల్ అధినేత్రి, బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ సైతం ప్రశాంత్‌కు ఆశ్రయించకతప్పలేదు. బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలు సమయం దగ్గర పడుతుండటంతో తనకు వ్యూహకర్తగా వ్యవహరించాలంటూ దీదీ కోరారు. ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో ఎదురులేదనుకున్న మమత బీజేపీ ధాటికి దారుణంగా దెబ్బతిన్నారు. మెజార్టీ సిట్టింగ్ స్థానాలకు కోల్పోవల్సి వచ్చింది. దీంతో పీకే అవసరం తప్పదని భావించిన మమత.. ఎన్నికలకు ఏడాది ముందు నుంచే అతనితో కలిసి వ్యూహాలు రచిస్తున్నారు. ఇదిలావుండగా తాజాగా ప్రశాంత్ కిషోర్‌కు మరో ప్రాజెక్టు కూడా వచ్చినట్లు జాతీయ మీడియాలో పలు కథనాలు వెలువడు తున్నాయి. తమిళనాడులో బలమైన నేతగా గుర్తింపుపొందిన డీఎంకే అధినేత ఎంకే స్టాలిన్ కూడా ప్రశాంత్‌ను సంప్రదించినట్లు తెలుస్తోంది. తమిళనాట 2021లో అసెంబ్లీ ఎన్నికలు జరగాల్సి ఉంది.

ఈ నేపథ్యంలో ఎన్నికలపై అనుసరించాల్సి వ్యూహాలు, సలహాలు గురించి పీకేతో చర్చించినట్లు వార్తలు వస్తున్నాయి. త్వరలోనే స్టాలిన్, కిషోర్ మధ్య సమావేశం జరుగనుందని చెన్నై వర్గాల సమాచారం.

## సింగ్‌నగర్ డంపింగ్ యార్డు గుంటూరుకు తరలింపు!

- అదే ప్రాంతంలో పార్క్ ఏర్పాటు - పట్టణాభివృద్ధి శాఖ మంత్రి బొత్స సత్యానారాయణ



విజయవాడ: సింగ్ నగర్‌లో డంపింగ్ యార్డును తరలించి అదే ప్రాంతంలో పార్క్‌ను ఏర్పాటు చేస్తామని పట్టణాభివ ృద్ధి శాఖ మంత్రి బొత్స సత్యానారాయణ పేర్కొన్నారు. డంపింగ్ యార్డ్ తరలింపుపై విజయవాడ మున్సిపల్ కమిషనర్ ప్రసన్న వెంకటేష్‌కు ఆయన కీలక సూచనలు చేశారు. మంత్రులు వెల్లంపల్లి శ్రీనివాస్, ఎమ్మెల్యే మల్లాది విష్ణుతో కలిసి విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో శు క్రవారం పర్యటన చేపట్టారు. ఈ సందర్భంగా మంత్రి బొత్స సత్యనారాయణ మీడియాతో మాట్లాడుతూ.. విజయవాడ నగరాన్ని అభివ ృద్ధి చేయాలని సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆదేశించించారన్నారు. అందులో భాగంగా వాంబే కాలనీ డంపింగ్ యార్డు ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు. ప్రజల ఇబ్బందులను పరిగణనలోకి తీసుకొని సింగ్‌నగర్‌లోని డంపింగ్ యార్డ్‌ను గుంటూరుకు తరలించే ప్రయత్నం చేస్తామని తెలిపారు. నీటి ఇబ్బందులు ఎదుర్కొంటున్న వాంబే కాలనీ, సింగ్ నగర ప్రాంతవాసుల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని మంత్రి హామీ ఇచ్చారు.

### ఏపీలో 8మంది అడిషనల్ ఎస్పీలకు పదోన్నతులు

అమరావతి : ఏపీ పోలీసుశాఖకు చెందిన ఎనిమిది మంది అడిషనల్ ఎస్పీలకు నాన్ కేడర్ ఎస్పీలుగా పదోన్నతి కల్పిస్తూ శుక్రవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. విజయవాడ ట్రాఫిక్ డీసీపీగా టీవీ నాగరాజు, ఏసీబీ ఎస్పీగా జె.భాస్కర్‌రావు, విజయవాడ ఇంటలిజెన్స్ ఎస్పీగా కె. బాల వెంకటేశ్వరరావులను నియమించింది. ప్రస్తుతం టాస్క్‌ఫోర్స్ ఏసీపీగా పనిచేస్తున్న కె. సూర్యచంద్రరావును పదోన్నతిపై విజయవాడ లా అండ్ ఆర్డర్ అడిషనల్ డీసీపీగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

## వీడిన ప్రియాంక మర్డర్ మిస్టరీ..!

### నిందితుల ఫోటోలు విడుదల




హైదరాబాద్: వెటర్నరీ డాక్టర్ ప్రియాంకరెడ్డి హత్యకేసును పోలీసులు ఛేదించారు. దర్యాప్తులో భాగంగా నలుగురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. సీసీటీవీ పుటేజ్ ఆధారంగా లారీ డ్రైవర్, క్లీనర్‌తో పాటు మరో ఇద్దరిని అరెస్ట్ చేశారు. స్కూటీ టైర్ పంక్చర్ చేసి నిందితులు డ్రామాలు ఆడారని పోలీసులు గుర్తించారు. కేసుకు సంబంధించిన అన్ని ఆధారాలను సేకరించినట్లు ఉన్నతాధికారులు చెప్పారు. సంచలనం సృష్టించిన కేసును సీరియస్‌గా తీసుకొని 24 గంటల్లోనే ఛేదించి నిందితులను కూడా పట్టుకున్నారు. ఊపిరాడకుండా చేసి ప్రియాంకను దారుణంగా హత్య చేశారు. ప్రియాంకపై నిందితులు గ్యాంగ్ రేప్‌కు కూడా పాల్పడ్డారు. మృతదేహాన్ని దుప్పట్లో చుట్టి కిరోసిన్ పోసి తగలబెట్టారు. ప్రియాంక మృతదేహం 70 శాతం కాలిపోయింది. లారీ డ్రైవర్లు హత్య చేశారని పోలీసులు నిర్ధారించారు. నలుగురు కలిసి అఘాయిత్యం చేసినట్లు పోలీసుల విచారణలో తేలింది. ప్రియాంక హత్య కేసులో మహ్మద్ పాషా ప్రధాన నిందితుడని పోలీసులు తేల్చారు. మహ్మద్ పాషాది నారాయణ్‌పేట్ జిల్లాగా గుర్తించారు. యువతిని లారీ డ్రైవర్, క్లీనర్ హత్య చేశారని విచారణలో వెల్లడైంది. ప్రియాంక స్కూటీని నిందితులు ఉద్దేశపూర్వకంగానే పంక్చర్ చేశారు. పంక్చర్ చేయిస్తామంటూ నలుగురు వ్యక్తులు యువతిని నమ్మించారు. లారీని అడ్డంపెట్టి అమ్మాయిపై దుండగులు దాడి చేశారు. తొండుపల్లి జంక్షన్ వద్ద లారీ వెనకాల ఉన్న నిర్మానుష్య ప్రాంతంలోకి తీసుకెళ్లి అత్యాచారం చేసి హత్య చేశారు. మృతదేహాన్ని డీసీఎం ఎక్కించి.. అండర్‌పాస్ వరకు తీసుకెళ్లారు. డీసీఎంలోనూ ప్రియాంకపై అత్యాచారం జరిగినట్లు తెలుస్తోంది. మరో వ్యక్తి స్కూటీ నడుపుతూ వెనకాలే వచ్చాడు. అండర్‌పాస్ కింద ప్రియాంక మృతదేహాన్ని తగలబెట్టారు. అత్యాచారం చేసిన తర్వాతే మృతదేహంపై కిరోసిన్ పోసి లారీ డ్రైవర్, క్లీనర్ కాల్చారు. మృతదేహాన్ని కిరోసిన్‌తో కాల్చినట్లు డాక్టర్లు తేల్చారు. కిరోసిన్ అని తేలడంతో డ్రైవర్లే హత్య చేసినట్లు పోలీసులు నిర్ధారించారు.



Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of VIJAYABHANU PUBLICATIONS PVT. LTD., Published and Printed at VIJAYABHANU PRESS, D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com